ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 31, జులై 2026 16 పేజీలు





- అధికార యంత్రాంగం అలర్ట్!
- వరద ముంపు ముప్పు... జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ హై అలర్ట్
- గోదావరి ఉగ్రరూపం దాల్చే సూచనలు...
- ముందస్తు చర్యలు ముమ్మరం
- పెరుగుతున్న ప్రవాహం...
- సమాయత్తం అవుతున్న అధికార యంత్రాంగం
- లోతట్టు ప్రాంతాలకు హెచ్చరిక...
- పునరావాస కేంద్రాలు సిద్ధం
- గోదావరి ఉప్పొంగితే గండమే...
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- నదీ తీరాల్లో కట్టుదిట్టమైన నిఘా...
- బోట్లకు, స్నానాలకు బ్రేక్ ఎగువన వర్షాలు...
- దిగువన వరద భయం
- ప్రాణ రక్షణే తొలి ప్రాధాన్యం...
- కలెక్టర్ అంకిత్ అత్యవసర ఆదేశాలు

# క్షణ క్షణం.. ఉత్కంఠ

**భద్రాచలం, జూలై 30 (ప్రభాతవార్త) :** ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి మళ్లీ వరద పోటెత్తింది. గంట గంటకూ పెరుగుతున్న గోదావరి వరద ప్రవాహంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం హై అలర్ట్‌లోకి వెళ్లింది. శుక్రవారం ఉదయం నాటికి భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తుండటంతో జిల్లా కలెక్టర్ అంకిత్ అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వరద ముంపు ప్రభావం ఎదురయ్యే ప్రాంతాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.



## నిండు కుండలా గోదావరి

మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా వరద ప్రవాహం

2వ పేజీలో...



### ప్రజా సమస్యల పరిష్కారానికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి
- సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో 3,500 దరఖాస్తులు స్వీకరణ
- భూ రీసర్వేతో ఏడాదిన్నరలో రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**సత్తుపల్లి, కల్లూరు జూలై 30, ప్రభాతవార్త**

ప్రజల సమస్యలను ప్రభుత్వం నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కల్లూరు డీఎన్‌పీ ఫంక్షన్ హాల్‌లో గురువారం కల్లూరు, తల్లాడ మండలాలకు సంబంధించిన సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

2వ పేజీలో...




# విజృంభిస్తున్న విషజ్వరాలు

- ఖమ్మం జిల్లాపై విషపడగ
- ముంచుకొస్తున్న సీజనల్ వ్యాధులు
- స్వైర విహారం చేస్తున్న దోమలు
- కాగితాలకే పరిమితమైన పారిశుద్ధం
- నో ఫాగింగ్ నో పిచికారి
- నామమాత్రపు డ్రైవ్ ఫ్రైడేలు
- చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు

తొలకరి పలకరింపు... అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలు జిల్లాను తడుపుతున్నాయి అయితే ఈ వర్షాలతో పాటు జిల్లాకు సీజనల్ వ్యాధుల ముప్పు కూడా పొంచి ఉంది. డ్రైనేజీ,వీధులలో నిలిచిన మురుగునీరు కారణంగా దోమలు, స్వైర విహారంతో అప్పుడే వైరల్ జ్వరాలు డెంగ్యూ వంటి వ్యాధులు కలకలం మొదలైంది.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 10 డెంగీ కేసులు నమోదు కావడంతో జిల్లా ప్రజలలో భయందోళనలు మొదలైంది.గత ఏడాది 268 డెంగు కేసులు నమోదు అయిన అనుభవాలను మరిచిన జిల్లా యంత్రాంగం చేతులు కాలాక ఆకులు పట్టుకుందామా అనే చందంగా తయారైంది.

2లో..

**ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాతవార్త):**

ఇటీవల కురుస్తున్న వర్షాలు వాతావరణ మార్పుల కారణంగా జిల్లా ప్రజలు జ్వరాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇటు పారిశుద్ధ వ్యవస్థ లోపించి దోమల స్వైర విహారం చేస్తున్నాయి కానీ కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు మాత్రం దోమల నివారణకు ఫాగింగ్ బ్లీచింగ్ కార్యక్రమాలు నిర్వహించకపోగా నామమాత్రపు డ్రైడే ఫ్రైడే

# అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

2వ పేజీలో...





## క్షణక్షణం ఉత్కంఠ

### మొదటి పేజీ తరువాయి..

గురువారం అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంత గ్రామాల్లో ప్రజలకు ముందుగానే హెచ్చరికలు జారీ చేయాలని, గ్రామాల్లో మైకుల ద్వారా నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.

**లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

నది ఉధృతి మరింత పెరిగే అవకాశాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను ముందుగానే గుర్తించి అవసరమైతే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుద్ధం, ఆహారం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి వంటి అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.

**రక్షణ బృందాలు సిద్ధం**

మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లు, బోట్లు, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

**ఘాట్ల వద్ద కట్టుదిట్టమైన నిఘా**

గోదావరి స్నాన ఘాట్లు, పర్యాటక ప్రాంతాలు, నది తీర ప్రాంతాల్లో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలు నదిలోకి వెళ్లకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరద ఉధృతి తగ్గే వరకు చేపల వేట, పడవల రాకపోకలు నిలిపివేయడంతో పాటు ప్రజలు అనవసరంగా నది వద్దకు వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**క్షణక్షణం పర్యవేక్షణ**

అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని, వరదకు సంబంధించిన సమాచారాన్ని వెంటనే జిల్లా నియంత్రణ కేంద్రానికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎలాంటి పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేలా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రమాద హెచ్చరిక దిశగా...**

సాయంత్రం 6 గంటల నాటికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 28.40 అడుగులకు చేరుకుంది. నదిలో 3,88,452 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులు కాగా, ఆ సమయంలో సుమారు 9,32,288 క్యూసెక్కుల ప్రవాహం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో గోదావరి మరింత ఉధృతంగా మారే అవకాశముండటంతో ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

**విశ్లేషణ**

ప్రస్తుతం గోదావరి మొదటి ప్రమాద స్థాయికి ఇంకా దూరంలో ఉన్నప్పటికీ, ఎగువ ప్రాంతాల్లో వర్షాల తీవ్రత కొనసాగితే నీటిమట్టం వేగంగా పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. గత వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ముందస్తు చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ముందస్తు హెచ్చరికలు, పునరావాస ఏర్పాట్లు, శాఖల సమన్వయం సమర్థంగా అమలైతే ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు

## అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

### జీరో క్యాజువాలిటీస్ లక్ష్యంగా సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**కొత్తగూడెం, జులై 30 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో రాష్ట్రంలోని వర్ష పరిస్థితులు, వరద నివారణ చర్యలు, ముందస్తు సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో 24!!7 కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే మోహరించి అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు. సమాచార వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు ఎలాంటి అంతరాయం లేకుండా పనిచేసేలా చూడాలని, కూలిపోయే ప్రమాదం ఉన్న పాత భవనాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ... జిల్లా పోలీసు అధికారులు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)ను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 12 ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని, అవసరమైతే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను కూడా వెంటనే సహాయక చర్యలకు వినియోగించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫిడెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాకు కేటాయించిన ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం కొనసాగిస్తూ అవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని గోదావరి, కిన్నెరసాని, తాలిపేరు, నదుల పరివాహక ప్రాంతాలు, వాగులు, కల్వర్టులు, లోతట్టు ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదకర ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అగ్నిమాపక శాఖల సిబ్బందిని మోహరించి ప్రజలు నీటి ప్రవాహాల్లోకి వెళ్లకుండా చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిఆర్‌ఓ పద్మావతి, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి అనూష, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న విషజ్వరాలు

### మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమం నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. ఇటు మత్స్యశాఖ దోమల నివారణకు గంబూషియా చేప పిల్లలను నిలవబడున్న నిధిలో విడుదల చేస్తే కొంతమేరకు దోమల నివారణ జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పాసింజలోపం ఎక్కువగా ఉండడంతో డ్రైనేజీల్లో నీటి నిల్వలు ఇండ్లలో చెత్త కారణంగా దోమలు వృద్ధి చెంది మలేరియా చికెన్ గునియా వంటి వ్యాధుల భారిన పడుతున్నారు ప్రజలు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 10 డెంగు కేసులు నమోదు అయ్యాయి.కాగా గత ఏడాది 268 డెంగు కేసులు నమోదు అయిన చేదు అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు తక్షణ ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. చేతులు కాలక ఆకులు పట్టుకున్న చందంగా వ్యాధుల ముదిరిన తరువాత ప్రాణంతకం కాకా ముందే జిల్లా ఆరోగ్య, మున్సిపల్, కార్పొరేషన్, మత్య శాఖ అధికారులు స్పందించపోతే ఖమ్మం జిల్లా ప్రజలు ఆరోగ్యం ప్రమాదంలో పడే అవకాశం లేకపోవాలని ఖమ్మం జిల్లా ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు...జిల్లావ్యాప్తంగా 10 డెంగీ కేసులు.. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 10 డెంగీ కేసులు నమోదు అయ్యాయి అధికారికంగా వెల్లడించినప్పటికి ఇంకా ఎక్కువగా ఉంటాయని ప్రజలు అనుమానం వ్యక్త పరుస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 26 ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో మంచుకొండ, వెంకటాయపాలెం, సింగరేణి, వైరా, కూసుమంచి, పెద్దగోపతి,బోదులబండ, దెందుకూరు, చింతపల్లి, అనాసాగారం, లంక సాగర్ లలో ఒక్కొక్కటి చొప్పున డెంగ్యూ కేసు నమోదు అయ్యాయి....అప్రమత్తం కావాల్సిన అధికారులు....! ప్రజారోగ్యాన్ని కాపాడటంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. పంచాయతీ, మున్సిపల్ అధికారులు వీధుల్లో, డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలి. దోమల నివారణకు ప్రతి వీధిలోనూ క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయించాలి. బ్లీచింగ్ పౌడర్, మలాథియాన్ స్ప్రే చేయించాలి. ప్రజలకు సరఫరా అయ్యే తాగునీరు కలుషితం కాకుండా వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి, సరైన మోతాదులో క్లోరినేషన్ చేయాలి. వైద్యఆరోగ్యశాఖ అధికారులు హైరిస్క్ (గత ఏడాది ఎక్కువ కేసులు నమోదైన) గ్రామాల్లో ముందస్తుగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో జ్వరాల తీవ్రతపై ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేపట్టి, లక్షణాలు ఉన్నవారికి వెంటనే ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పారాసిటమాల్ బిళ్లలు అందించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంగీ నిర్ధారణ కిట్లు, అవసరమైన మందులు, ప్లేట్‌లెట్ పరీక్షల సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలి.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

### మొదటి పేజీ తరువాయి..

శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మొత్తం సుమారు 3,500 దరఖాస్తులు అందాయని తెలిపారు.వాటిలో 1,800 ఇందిరమ్మ ఇళ్లకు, 500 వరకురెవెన్యూ సమస్యలకు, 200 పెన్షన్లకు, ఇతర మిగతా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నా యని చెప్పారు. ఇదే విధంగాపాలేరునియోజకవర్గ ప్రజా దర్బార్‌లో 25 వేల దరఖాస్తులు అందగా, వాటిలో 13 వేల దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించినవేనని తెలిపారు.ప్రజల అవసరా లను దృష్టిలో ఉంచుకుని మంత్రివర్గం సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలుతీసుకుంటోందన్నారు. ఒకేసారి అందరికీ ఇళ్లు మంజూరు చేస్తే ఆర్థిక భారం పెరుగుతుందని, అందుకే దశలవారీగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేపడుతున్నా మని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రంపై రూ.8.5 లక్షల కోట్ల అప్పు భారం మోపినప్పటికీ పేదల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి రాజీ ఉండదన్నారు.సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లో గత 50 సంవత్సరాలుగా ఉన్న రెవెన్యూ సమస్యలను భూ రీసర్వేద్వారాపరిష్కరిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సర్వేకొనసాగుతోం ఉందని, మరోఏడాదిన్నరలో రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వే పూర్తి చేసి శాశ్వత పరిష్కారం అందిస్తామని మంత్రి పొంగులేటిచెప్పారు.ధరణి వ్యవస్థలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు విచారణ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. పేదల భూములుఎలాకాజేయబడ్డాయో, భూముల మళ్లింపులు, ప్రభుత్వ భూముల




అక్రమ బదిలీలు అన్నీప్రజలకువెల్లడవుతాయని, తప్పు చేసిన వారిపై కఠినచర్యలుతీసుకుంటామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందిస్తున్నామని తెలిపారు. గత యాసంగి లో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని, ప్రతిపక్షాలు అనవసర రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి ఒక్కరూ తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని బీఎల్‌వోలకు ఆగస్టు 3లోపు తప్పనిసరిగా అందజేసి ఓటు హక్కును పరిరక్షించు కోవాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గప్రజాదర్బార్‌లో వచ్చిన 25 వేల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ కొనసాగుతోందని, సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో 3,500 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిలో గృహ నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తులే అధికంగా ఉన్నాయని చెప్పారు.మంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి భూ సర్వే నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 2 వేల ఎకరాల్లో సర్వే పూర్తి చేసి త్వరలో నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ప్రతి దరఖాస్తును సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తుల్లో ఫోన్ నంబర్, ఆధార్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, పూర్తి సమాచారం ఉంటేనే సంబంధిత అధికారుల ద్వారా వేగంగా పరిష్కారం అందించ గలమని కలెక్టర్ సూచించారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులు ప్రజల వద్దకే రావడం ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రత్యేకత అని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డినాయకత్వంలో భూ సర్వే వేగంగా సాగుతోందని, రెండు నెలల్లో పెండింగ్ రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ధరణి వల్ల భూములు కోల్పోయిన రైతులకు భూ భారతి ద్వారా న్యాయం జరుగుతోందని పేర్కొంటూ, సత్తుపల్లి నియోజకవర్గానికి అదనంగా 1,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రినికోరారు.రూ.15 కోట్లతో మున్సిపల్ అభివృద్ధి పనులు, సత్తుపల్లిలో రూ.25 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, కల్లూరు మున్సిపాలిటీకి అదనంగా రూ.20 కోట్లు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, సత్తుపల్లి,కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ, కల్లూరు మునిసిపాలిటీ చైర్మన్ మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.

### .మాదక ద్రవ్యాల నివారణపై విజయలో అవగాహన

*కొణిజర్ల జూలై 30 ప్రభాత వార్త*

:డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామనే లక్ష్యంతో ప్రభుత్వం దృడ సంకల్పంతో ముందుకు సాగుతుందని ఎస్.ఐ. రవి ప్రసాద్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ స్టేట్ పోలీస్, తెలంగాణ ఈగల్ ఫోర్స్ రీజినల్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ సంయుక్తంగా గురువారం విజయ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. రవిప్రసాద్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తోందని డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించి ముందడుగు వేయాలని,విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణామాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ బంధాలు దెబ్బతినడం, నేరాల పెరుగుదల సమాజంలో అస్థిరత ఏర్పడుతుందని వివరించారు. యువత డ్రగ్స్ కు"నో" చెప్పి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజం మరియు దేశ అభివృద్ధికి కూడా తీవ్రమైన ముప్పుగా మారుతోందని పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాలను సాధించాలంటే డ్రగ్స్ వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. అయేషా తరుణం మాట్లాడుతూ, డ్రగ్స్ అలవాటు ఒకసారి మొదలైతే దాని నుంచి బయటపడటం చాలా కష్టమని, విద్యార్థులు తమ స్నేహితుల



ప్రభావానికి లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కళాశాల దశలోనే మంచి విలువలు, క్రమశిక్షణ మరియు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.డీన్ డా. శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, అలాంటి యువత డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాల వల్ల విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసం మరియు వ్యక్తిత్వ వికాసం తీవ్రంగా దెబ్బతింటుందని వివరించారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. ఫరీద్‌బాబా మాట్లాడుతూ, సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే తెలంగాణ ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1908కు ఫిర్యాదు చేయాలని కోరారు.కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులందరూ "డ్రగ్స్ రహిత తెలంగాణ – డ్రగ్స్ రహిత భారతదేశం" లక్ష్య సాధన కోసం కృషి చేస్తామని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా. అయేషా తరున్నం, డీన్ డా. శ్రీనివాసరావు, ఏఓ డా. ఫరీద్‌బాబా, ఎస్.ఐ. శివప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

*అశ్వారావుపేట అర్బన్, జూలై 30 ప్రభాతవార్త:*



ఎపిలోని జంగారెడ్డిగూడెంకు చెందిన కొంతమంది యువకులు వేలేరుపాడులో పరీక్ష వ్రాసి కారులో తిరిగి వస్తుండగా మండలంలోని నారాయణపురం గ్రామ శివారులో గురుఆరం ఓ వ్యక్తిని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో నారాయణపురంకు చెందిన కూతాడి లక్ష్మణరావు అనే వ్యక్తి కాలు విరిగిపోయింది. వెంటనే అతన్ని ఖమ్మం తరలించారు.

## పొలం లో పని చేస్తుండగా మహిళకు పాము కాటు

*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*

పొలంలో పని చేస్తుండగా మహిళ పాము కాటు కు గురైన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. శీలం రమ (30) పొలంలో పనిచేస్తుండగా పాము కాటుకు గురైంది.దీంతో ఆమె కు 108 ఈఎంటి కొండా ప్రసాద్, పైలెట్ రవీందర్ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది.



## పొన్నెకల్లు లో 100 శాతం ఎస్ ఐ ఆర్ డిజిటలైజేషన్ పూర్తి

**విజయవంతానికి కృషి చేసిన బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లకు ఘన సన్మానం**

*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో ఎస్ ఐ ఆర్ డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి అయ్యింది.కార్యక్రమం విజయవంతానికి విశేష కృషి చేసిన బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఏఐసీసీ,టీపీసీసీ, డీసీసీ ఆదేశాల మేరకు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్ ఐ ఆర్ ఇల్లందు ని యోజకవర్గ కో ఆర్డినేటర్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి సూచనల మేరకు పొన్నెకల్ గ్రామ బూతు నెంబర్ 208 లో మొత్తం ఓటర్ లు 857 మందికి మ్యాపింగ్ చేయుటకు ప్రభుత్వం బి ఎల్ వో గా పింగళి జ్యోతి, ఆమెకు సహాయకులు గా బి ఎల్ ఎ నాగండ్ల వెంకటేశ్వరరావు తో పాటు సహాయకులుగా సర్పంచ్ గుగులోత్ భూమిక, ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు,గ్రామశాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్, శిలా సాగరపు నాగేశ్వరరావు, నూకల శ్రావణ్ కుమార్, మాలపోలు గోపి కృష్ణ,బోరిగోళ్ళ నవీన్,ఆలేటి కిరణ్, పొను గోటి సాయికిరణ్,నూకల రమేష్, గుగులోత్ వీరన్న,కొత్తపల్లి సాయికుమార్ లు వ్యవహరించారు. నిరంతరం శ్రమించి సర్ ను 100 శాతం డిజిటలైజేషన్ ను విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.ఓటర్ లిస్ట్ రివిజన్లో 20 రోజులుగా కష్టపడి పని చేసిన అందుకు గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారికి ఘనంగా శాలువాతో సత్కరించడం జరి గింది.మొత్తం ఓట్లు 857, డబల్ 6, షిఫ్టింగ్ 63, చనిపోయిన వారు 30, నికర ఓట్లు 758 గా డిజిటలేషన్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.








## తృటిలో తప్పిన పెను ప్రమాదం...!

### కారును ఢీకొట్టిన టిప్పర్

*నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త :*

కారును డికొట్టిన ఘటన లో నలుగురు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు.కారు డ్రైవర్ చాకచాక్యంతో ఈ పెను ప్రమాదం తప్పింది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చెరువుమాధారం గ్రామానికి చెందిన సొసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి, ఆ గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు యడవల్లి శ్రీనివాస్, టి.గోవిందరావు లతో పాటు కారు డ్రైవర్ మోలాలి లు కార్డులో ఏపీ లోని చిల్లకల్లు లో పంచాయతీకి వెళ్తుండుగా ప్రమాదం జరిగింది. గురువారం చెరువుమాధారం నుంచి ఏపీ లోని చిలకల్లు పోలీస్ స్టేషన్ లో పంచాయతీ కోసం వెళ్తున్నారు. ఈ క్రమంలో మండలం లోనే రాయగూడెం



గ్రామ శివారు వద్దకు వెళ్లగానే ఏపీ లోని విజయవాడ కు చెందిన టిప్పర్ బుద్ధారం నుంచి రాయగూడెం వైపు వెళ్లాల్సి ఉండగా కట్టుకాచారం రోడ్డు వైపు తిరిగాడు. రూట్ మారిన విషయం ను గ్రహించిన టిప్పర్ డ్రైవర్ వెనక నుంచి రివర్స్ వస్తూ వెనకనే వస్తున్న కారు ను గ్రహించలేదు. దీంతో కారు డ్రైవర్ చాకచాక్యంగా కారు ను పూర్తిగా మార్జిన్ దిగి పోవటంతో కారు చివర భాగం టిప్పర్కు తగిలి కారు దెబ్బతిన్నది.అందులో ఉన్న నలుగురు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. నలుగురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. రెప్పపాటు లో పెను ప్రమాదం తప్పటంతో ఊపిరిపీల్చుకున్నారు. స్థానికులు టిప్పర్ నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.

## పిచ్చోడు చేతిలో రాయి

*దమ్మపేట రూరల్ జూలై 29 ప్రభాతవార్త :*



దమ్మపేట మండల కేంద్రంలో పిచ్చివాడి చేతిలో రాయితో ఐదు కారులు ధ్వంసం చేశాడు. మతిస్థిమితం లేని ఆ వ్యక్తి 5 కార్లకు ముందు, వెనక భాగాలలో ఉన్న కారు అద్దాలను పగలకొట్టడంతో కారు యజమానులు పోలీసులను ఆశ్రయించారు. మతి స్థిమితం లేని ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని ఆ వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. మతిస్థిమితం లేని ఆ వ్యక్తి మందలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

## పొంచి ఉన్న ప్రమాదం

*దమ్మపేట రూరల్ జూలై 29 ప్రభాతవార్త :*

దమ్మపేట నుంచి మల్కారం వెళ్లే రహదారి మార్గం నల్లకుంట, గంగులగూడెం మధ్యలో రోడ్డుకి ఇరువైపులా చెట్లు, పొదలు పెరిగి ఎదురు ఎదురుగా వచ్చే వాహనదారులకు దారి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. సంబంధిత అధికారులు రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను, చెట్లు, పొదలను రోడ్డుకి ఇరువైపులా అడ్డుగా ఉన్న వాటిని తొలగించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నల్లకుంట, గంగుల గూడెం, మల్కారం గ్రామస్తులు కోరుతున్నారు.



# నష్టపరిహారం అన్ని గ్రామాలకు ఒకే విధంగా ఉండాలి.

దుమ్ముగూడెం, జూలై 30 (ప్రభాతవార్త):



రాష్ట్రప్రభుత్వం గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతమ్మసాగర్ బహులార్ధక ప్రాజెక్టు క్రింద నష్టపోతున్న భూ నిర్వాసిత రైతాంగానికి అన్ని గ్రామాల రైతులకు ఒకే విధంగా నష్టపరిహారం చెల్లించాలని, చర్ల దుమ్ముగూడెం మండలాలకు చెందిన సీతమ్మ సాగర్ భూనిర్వాసిత రైతాంగం సంఘం అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు డిమాండ్ చేశారు. నిర్వాసిత రైతులందరూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి కలెక్టర్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు మూడు విడతల భూసేకరణ వల్ల నష్టపోతున్న రైతులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎకరానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం రైతాంగానికి అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే వివిధ కారణాలతో నష్టపరిహారం అందని రైతాంగానికి కూడా నష్టపరిహారం చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .

# శ్రీరాముని హృదయ కలశానికి ప్రత్యేక పూజలు



దుమ్ముగూడెం ప్రభాతవార్త

:శ్రీ చిన్న జీయర్ స్వామి సంకల్పించిన శ్రీరామ హృదయ కలశం మండలానికి చేరుకుంది. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద కలశాన్ని ఉంచారు గ్రామంలో వెలిసియున్న శ్రీ ఆత్మా రామచంద్రస్వామి వారి ఆలయానికి చిన్న అరుణాచల వ్యవస్థాపక అధ్యక్షుడు శివ నాగ స్వామి కలశాన్ని తీసుకురాగా గ్రామంలో ఉన్న అనేకమంది భక్తులు కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, గురువారం దేవాలయంలోని కలశాన్ని ఉంచి భక్తులు పూజలు నిర్వహించారు శుక్రవారం చిన్నబండిరేవు గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ కలశానికి పూజలు నిర్వహిస్తారు భక్తులు కలశాన్ని తాకి గుప్పెడు బియ్యాన్ని కలశం వద్ద ఉంచి పూజలు నిర్వహించారు దీపావళి రోజున ఈ కలశంతో శ్రీ సీతా రాముల అభిషేకాలు చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా నిర్వహిస్తారని శివనాగ స్వామి తెలిపారు శ్రీ ఆత్మ రామ చంద్ర స్వామి దేవాలయంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ వేద పండితుడు సత్యనారాయణమూర్తి మహిళా భక్తులు రుక్మిణి లావణ్య కమల శాంత దుమ్ముగూడెం గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి టీచర్ చెల్లాయి పాప సేవలు మరువలేనివి



దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం కొత్తమారేడుబాక అంగన్వాడీ టీచర్ కిలిమి చల్లాయిపాప సేవలు చిరస్మరణీయమని సిపిఐ దుమ్ముగూడెం మండల కార్యదర్శి బొల్లోజు వేణు సీనియర్ నాయకుడు రామిరెడ్డి అన్నారు అంగన్వాడి టీచర్ చెల్లాయి పాప పదవీ విరమణ సందర్భంగా చల్లాయి పాపకు ఆర్లగూడెం అంగన్వాడి సెక్టర్ సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు నాయకులు అంగనవాడి టీచర్లు చెల్లాయి పాపను సన్మానించి అభినందించారు గత 32 సంవత్సరాలుగా గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా పని చేస్తూ అనేకమంది పిల్లలను తీర్చిదిద్దిందని గర్భిణీ బాలింతలకు సేవలందిస్తూ ఉత్తమమైన సేవలందించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిందని ఆమెను కొనియాడారు ఆమె శేషజీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నర్సాపురం సర్పంచ్ కుంజ కనకరత్నం భద్రాచలం పట్టణ ఏఐటీయూసీ కార్యదర్శి కంభంమెట్టు శ్రీనివాసరావు కే ధనలక్ష్మి సూపర్వైజర్ డి రాజేశ్వరి సూపర్వైజర్ కే గోపి ఎన్జీవో పి రత్నకుమారి దుమ్ముగూడెం ఏఐటియుసి అధ్యక్షురాలు కె విజయలక్ష్మి పి లక్ష్మి ఎస్ లక్ష్మీదేవి డి వెంకటరత్నం జి లలిత కుమారి ఆర్లగూడెం సెక్టర్ కే ప్రభావతి పలువురు అంగనవాడి టీచర్లు వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# న్యూట్రిమిక్స్ యూనిట్‌పై ఐటిడీఏ ఆకస్మిక తనిఖీ

## ఖ-నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి..



భద్రాచలం, జూలై 30 (ప్రభాత వార్త):

భద్రాచలంలోని ఐటిడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దమ్మక్క జాయింట్ లయబిలిటీ న్యూట్రి మిక్స్ యూనిట్‌ను ఐటిడీఏ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు ఏపీఓ (జనరల్) హెచ్.డేవిడ్‌రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, పీవీటీజీ అధికారి గన్యానాయక్ సంయుక్తంగా యూనిట్‌ను సందర్శించి అక్కడ తయారవుతున్న తృణధాన్యాల న్యూట్రిమిక్స్ ఉత్పత్తులను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా జొన్నలు, రాగులు, మిల్లెట్లు, కందులు తదితర తృణధాన్యాలతో తయారవుతున్న న్యూట్రిమిక్స్ ఆహారపదార్థాల నాణ్యతను అధికారులు పరిశీలించారు. అనంతరం యూనిట్‌లో పనిచేస్తున్న మహిళలకు పలు సూచనలు చేశారు. నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ మిల్లెట్ న్యూట్రిమిక్స్ ఉత్పత్తులను తయారు చేయాలని, వాటిని అధికంగా భద్రగిరి మార్ట్‌కు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు ఐక్యంగా పనిచేస్తూ తృణధాన్యాలను ఎక్కువ మొత్తంలో సేకరించి, సకాలంలో నాణ్యమైన ఉత్పత్తులను అందించడం ద్వారా న్యూట్రిమిక్స్ కేంద్రాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులు పేర్కొన్నారు

# కరువు కూలీలకు రూ.7,500 భృతి ఇవ్వాలి

## -భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

## 10న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

భద్రాచలం, జూలై 29 (ప్రభాత వార్త):



వ్యవసాయ కార్మికులకు కరువు భృతిగా నెలకు రూ.7,500 చెల్లించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లా కార్యదర్శి జాటోతు కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గోకినపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పనులు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.12 వేల జీవన భృతి అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 3 నుంచి మండల, డివిజన్ కార్యాలయాల్లో డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 10న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు నిర్వహించి మెమోరాండాలు అందజేస్తామని తెలిపారు. ఆగస్టు 20 తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు నాయిని రాజు, చింతకాయల సరళ, వెంకటమ్మ శాస్త్ర, బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆషాడ మాసంలో గోరింటాకు శుభప్రదం...

యాదగిరిగుట్ట జులై 30, (ప్రభాత వార్త ):

ఆషాడమాసంలో ప్రతి మహిళ గోరింటాకు పెట్టు కుని ఎంతో ఆనందాన్ని తెలియజేస్తుందని ఈ మాసంలో గోరింటాకు ఆరోగ్యానికి, ఆధ్యాత్మికతకు శుభప్రదాయాన్ని అందజే స్తుందని యాదగిరి గుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్ అన్నారు. గురువారం ఆమె తన తోటి సహజరులకు గోరింటాకును అలంకారంగా పెట్టుకొని మున్సిపల్ కార్యాలయంలో ఆషాడ మాసం వేడుకలను జరుపుకున్నారు మహిళలకు గోరింటాకు ప్రకృతి ప్రసాదించిన వరంగా అభివర్ణించారు. ఈ మాసంలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు మహిళలకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.




# ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన



దుమ్ముగూడెం, జూలై 30: (ప్రభాతవార్త):

దుమ్ముగూడెం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో ఎస్సీ,ఎస్టీ చట్టాలపై గురువారం ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ బద్దం చిన్నక్క అధ్యక్షతన దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య ఆదేశాలతో ఎస్సై జగన్మోహనాచారి చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, ఉప సర్పంచ్ బైరెడ్డి సతీష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యలమంచి శ్రీనుబాబు, శ్రీముత్యాలమ్మ అమ్మవారి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పర్ణశాల దుమ్ముగూడెం వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. అలాగే చర్ల మండలంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో ప్రాజెక్టు గేట్లు తెరిచి నీటిని దిగువకు వదులుతున్నారు. అట్టి వరదనీరు కూడా గోదావరిలోకి రావడంతో గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. గురువారం సాయంత్రం దుమ్ముగూడెం హెడ్ లాక్స్ వద్ద గోదావరి నీటిమట్టం 13 అడుగులకు చేరుకుంది. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సీతమ్మ నారచీరల ప్రదేశం వద్ద సీత వాగు నీటిమట్టం పెరిగింది. సీతవాగులో వరదనీరు చేరడంతో నార చీరల ప్రదేశం వద్ద శ్రీరాముని రాతి సింహాసనం కింద ఉన్న శ్రీరాముని రాతి పాదాలు నీటలో మునిగాయి. అలాగే మండలంలోని పలు చెరువుల్లో వరద నీరు చేరింది. ఇదిలా ఉండగా గోదావరి నీటిమట్టం శుక్రవారం మరింత పెరుగుతుందని సమాచారం.

# కరకట్ట స్లూయిస్ వద్ద ఇసుక బస్తాలతో పటిష్టత

దుమ్ముగూడెం, జూలై 30(ప్రభాతవార్త):



దుమ్ముగూడెం గోదావరి కరకట్టకు ఉన్న స్లూయిస్‌లను ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు నింపి స్లూయిస్‌లను పటిష్ట పరిచారు. ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఏఈ సూర్యం ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు నింపి వేశారు. గోదావరి నది నీటిమట్టం పెరుగుతుండడంతో స్లూయిస్‌ల నుండి వరద నీరు గ్రామంలోకి ప్రవేశించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఇసుక బస్తాలను నింపి అడ్డుకట్ట వేశారు. దుమ్ముగూడెం గ్రామం వద్ద గోదావరి కరకట్టకు మూడు స్లూయిస్‌లు ఉన్నాయి. గోదావరి ఎగువన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో పిటి ఎండి మస్తాన్ వలీ, లస్కర్లు పాల్గొన్నారు.

3.

# స్మార్ట్ గా స్మాష్ చేస్తున్న..స్మార్ట్ ఫోన్లుఆయువు..

**ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం.**

**తినడానికి తిండి లేకున్నా సరే..**

**స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు.**

**ప్రపంచాన్ని మైమరించే వస్తువుగా నేడు స్మార్ట్ ఫోన్.**

**విద్యార్థులు..యువకులపై స్మార్ట్ ఫోన్ అధిక ప్రభావం.**

*ఏన్కూరు,జులై 30,ప్రభాత వార్త :*

స్మార్ట్ ఫోన్లు ఇస్మార్ట్ గా మానవ జీవితాలను స్మాష్ చేసేస్తున్నాయి.అవి మనతో విడదీయరాని బంధంగా పెనవేసు కున్నాయి.గంటలకు స్మార్ట్ ఫోన్ లకు అతుక్కుపోవడంతో అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి.చిన్న..పెద్ద తేడా లే కుండా..స్మార్ట్ ఫోన్ల ప్రభావము రోజు రోజుకు పెరిగిపోతుంది.మనిషి ప్రపంచాన్ని మరిచి..మరో ప్రపంచంలోకి వెళ్లి స్మార్ట్ గా తన లైఫ్ ను స్మాష్ చేసుకుంటున్నారన్న నిపుణుల హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి.షార్ట్ వీడియో లు..ఇతరత్ర వీడియోలకు అలవాటు పడిన జనం జేబులు కూడా గుళ్ల మంటున్నాయి.తినడానికి తిండి లేకున్నా సరే..స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు..ఇంకేం వద్దు..అన్నచందంగా మనిషి వింత ప్రవర్తనకు శ్రీకారం చుట్టాడు.

**ఆయువు..ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం.**

.ప్రపంచాన్ని మైమరించే వస్తువుగా నేడు..స్మార్ట్ ఫోన్ నిలిచిపోతుంది .తెలిసి తెలియక స్మార్ట్ ఫోన్ వినియోగం పెర గడం వలన..మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు.వద్దన్నా..మన స్సు వినకుండా తనుకు తాను తెలియకుండానే..స్మార్ట్ ఫోన్లు లో మునిగిపోతున్నారు.తద్వారా మనిషి బద్ధకంగా మారి తాము చేయాల్సి న పనులను..కార్యక్రమాలను వాయిదా వేసుకుంటున్నారు.భార్య పిల్లలు ఉన్నా లేకున్నా.. అరచేతిలో మాత్రం స్మార్ట్ ఫోన్ ఉండాల్సిందేనన్న దిక్కుమాలిన అలవాటు అంటుకుంది.చిన్నపిల్లలు అన్నం తినా లన్న..మారం చేసిన స్మార్ట్ ఫోన్ ఇస్తే చాలు..చిన్నతనములోనే కంటిచూపు.. మందగించడంతోపాటు మెదడు..కా లేయం..ఊపిరితిత్తుల పైన..గుండె పైన కూడా ప్రభావం చూపిస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**స్మార్ట్ ఫోన్ ప్రభావం..పక్కదారి పడుతున్న యువతరం..!**

చిన్నపిల్లలను మొదలుకొని విద్యనభ్యసించే విద్యార్థి నుంచి ఈ స్మార్ట్ ఫోన్ వాడకం అధికంగా ఉంటుంది.ప్రతి దాని కి స్మార్ట్ ఫోన్ లేనిదే..వాళ్ల దినచర్య గడవదంటే నమ్మశక్యంగా లేదు.కానీ పలు సర్వేలు సైతం విద్యార్థులు..యువ కుల పై..ఈ ప్రభావం అధికంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.అంతేకాకుండా అనేక రకాల వీడియోలు..దర్శనమి స్తుండడంతో..వారి ఆలోచన విధానం మారుతుందని..చెడు వ్యవసనాలకు అలవాటు పడే ఆస్కారం ఎంత మాత్ర ము లేకపోలేదని సూచిస్తు న్నారు.చిన్నతనములోనే విద్యార్థులు సెల్ ఫోన్ వాడకానికి అలవాటు పడి..దానిని వ్య వసనంగా మార్చుకొని బయటపడలేక. .భవిష్యత్తును తీర్చిదిద్దుకోలేక ఆగమవుతున్నారు.

**స్మార్ట్ ఫోన్ వాడకం నుండి..బయట పడగలమా..!**

మనిషి మంచి కంటే..చెడుకు అట్రాక్టివ్ కావడం నైజాంగా మారి పోయింది.అది చెడు అని తెలిసినప్పటికీ..ఓ వ్యవ సనముగా మార్చుకొని ఆ బంధం నుండి బయట పడలేకపోతున్నారు.ఎవరికి వారు తెలివిగా ఆలోచించి కఠినమై న నిర్ణయం తీసుకొని వ్యవసనానికి దూరంగా ఉండే ప్రయత్నం చేయాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.స్మార్ట్ ఫోన్ ను తమ అవసరాలకు..విద్యార్థుల భవిష్యత్తులకు అనుకూలంగా..ఒక అవసర సాధనంగా మలుచుకోవాల ని..ఉన్నతంగా రాణించడానికి ఒక స్మార్ట్ మెట్టుగా ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు.అంతేకాకుండా చిన్న పి ల్లలు..విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు స్మార్ట్ ఫోన్ వినియోగంపై ఓ కన్నేసి ఉంచాలని..వారు ఎలాంటి వీడి యోలు చూస్తున్నారో ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని గుర్తు చేస్తున్నారు.కనీస జ్ఞానం తల్లిదండ్రులకు ఉంటే..ఆ దిలోనే అతం పలకవచ్చని అంటున్నారు.అవసరాలకు మించి వాడటం వల్ల తలెత్తే అనర్థాలను పిల్లల తల్లిదండ్రు లతో పాటు ప్రతి ఒక్కరూ గుర్తు ఎరిగినప్పుడే స్మార్ట్ ఫోను..స్మార్ట్ గా బయటపడతామన్న విషయం బోధన పడాలి.



## వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి...

**జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు....**

**అనుమతి లేకుండా అధికారులు సెలవులో వెళ్ళరాదు....**

**కలెక్టర్ చిత్రా మిశ్రా..**

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, జిల్లాలోనూ వర్షాలు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.పాత, శిథిలావస్థలో ఉన్న భవనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట్ల జేసీబీలు, రెస్క్యూ వాహనాలను సిద్ధంగా ఉంచాలన్నారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లను ఏఈలతో సమన్వయం చేసుకుని నిరంతరం పర్యవేక్షి ంచాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 8782997247ను ప్రజలకు, ప్రజాప్రతినిధులకు విస్తృతంగా తెలియజేయాలనీ పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే ఈ నంబర్‌కు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్యాధికారులు, డిప్యూటీ డీఎంహెచ్‌వోతో సమన్వయం చేసుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, అత్యవసర వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షి ంచాలని అన్నారు. రహదారులకు జరిగిన నష్టంపై పంచాయతీరాజ్ అధికారులు వెంటనే నివేదిక అందించాలని తెలిపారు. ఆర్అండ్‌బీ రహదారులు, కల్వర్టులు, వంతెనలు ఇతర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టంపై రోడ్లు భవనాల శాఖ అధికారులు నివేదిక సమర్పించాలన్నారు. పంట నష్టాలను నమోదు చేయాలని, అలాగే పశుసంవర్ధక శాఖ సిబ్బందితో కలిసి అవసరమైన చోట పశువుల రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ పశుస ంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. వర్షం కారణంగా ప్రమాదక రంగా పారుతున్న నీటి కాలువల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, నీటి ప్రవాహానికి సంబంధించిన ప్రమాదకర ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షి ంచాలని ఆదేశించారు మండల స్థాయి అధికారులు ఎవరూ ముందస్తు అనుమతి లేకుండా సెలవులో వెళ్ళరాదని, అందరూ తప్పనిసరిగా వారు పని చేస్తున్న హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని ఆదేశిం చారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లను ప్రత్యేకంగా పర్యవేక్షి స్తూ, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## కాంగ్రెస్ చేనేత సెల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా బండారి సదానందం

**-- మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన బండారి సదానందం కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. చేనేత సెల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ ఈ మేరకు ఆయనకు నియామక బాధ్యతలు అప్పగించారు. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి సదానందం ధన్యవాదాలు తెలిపారు. ఈ నియామకం అనంతరం కరీంనగర్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బండారి సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానికి సహకరించిన మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు సదానందాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... జిల్లాలో కాంగ్రెస్ పార్టీతో పాటు చేనేత సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం, చేనేత వర్గాల అభివృద్ధి కోసం ఎలాంటి అవసరం వచ్చినా తాను పూర్తిగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే, హుజురాబాద్ నియోజకవర్గంలో స్థానిక నాయకుడు ప్రణవ్ సహకారంతో సమన్వయంగా ముందుకు వెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

## వికసిత్‌భారత్ కార్యక్రమానికి ఆర్ట్స్‌కళాశాల విద్యార్థిఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 30 ప్రభాతవార్త :*

విశ్వవిద్యాలయం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకుడు ఆర్.విఘ్నేష్ రాష్ట్రస్థాయి నషాముక్త యువ



– వికసిత్ భారత్ 2026 కార్యక్రమానికి ఎంపికయ్యారు.కేంద్ర యువజనవ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మై భారత్–హనుమకొండ నిర్వహించిన జిల్లా స్థాయి నషా ముక్త యువ – వికసిత్ భారత్ 2026 కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన ఆయన రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి విద్యార్థిని అభి నందించి, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.ఎం. రెహమాన్, డా.శ్రీదేవి, డా.ఎన్. చందర్, డా.ఎ రమేష్, ఎ.శ్రీలత విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీప్రవేశాల పోస్టర్‌ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 30 ప్రభాతవార్త :*

డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026–27 విద్యాసంవత్సరానికి డిగ్రీప్రవేశాల పోస్టర్‌ను వరంగల్ ప్రాంతీయ కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సంచాలకులు ప్రొఫెసర్ సుంకరిజ్యోతి మాట్లాడుతూ బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి డిగ్రీ కోర్సుల ప్రవేశాలు ప్రారంభమైనట్లు తెలిపారు.ఇంటర్మీడియట్, ఓపెన్



ఇంటర్మీడియట్, 10+2అర్హత కలిగిన విద్యార్థులతోపాటు రెండేళ్ల పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు కూడా ప్రవేశాలకు అర్హులని పేర్కొన్నారు.ప్రవేశాలకోసం ఆధార్‌కార్డు, ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, కులధ్రువీకరణ పత్రం (అవసరమైన వారికి), పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.ప్రవేశాలకు ఆగస్టు 7చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ప్రవేశ నమోదు పూర్తిచేసి, తాము ఎంపిక చేసుకున్న అధ్యయన కేంద్రంలో సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు.మరిన్ని వివరాలకోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800599 0101 లేదా 04023680333 / 04023680444 / 04023680 555 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విజ్ఞప్తి చేశారు.

## పధోన్నతి పరీక్షలశిక్షణలో యూనివర్సిటీ చట్టంపై అవగాహన

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 30 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ తదితర పధోన్నతి పరీక్షలకు హాజరయ్యే ఉద్యోగులకోసం సెల్ట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మేఘనా రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమం రెండవరోజు విశ్వవిద్యాలయ విశ్రాంత డిప్యూటీ రిజిస్ట్రార్ సుధాకర్ మామిడాల యూనివర్సిటీ చట్టంపై శిక్షణ అందించినట్లు సెల్ట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మేఘనా రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వుల మేరకు ఈనెల 29నుంచి ఆగస్టు 7 వరకు ప్రతిరోజూ సాయంత్రం 4.00నుంచి 6.00గంటల వరకు విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగంలో ఈ ప్రత్యేకశిక్షణా



తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో భాగంగా సుధాకర్ మామిడాల యూనివర్సిటీ ఆక్ట్–4/1991లోని ప్రధాన నిబంధనలను విపులంగా వివరించారు. పదోన్నతి పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులందరూ ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సూచించినట్లు డాక్టర్ ఆర్.మేఘనారావు తెలిపారు.

# నాసిరకం పనులను ఉపేక్షించేది లేదు

సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి

పనులపై అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన.చేసిన ఎమ్మెల్యే



**పాల్వంచ, జూలై 30 ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పాల్వంచ రెండవ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో 11.61 లక్షల విలువైన సీసీ రోడ్డు, అలాగే ఐదవ డివిజన్ హమాలీ కాలనీలో 10.96 సిసి రోడ్డు, 6.21 లక్షలతో డ్రెయిన్ నిర్మాణ పనులకు మేయర్ మూడు గణేష్ , డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి లతో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా. రెండవ డివిజన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్లు వేగినాటి భవిత నూకల సరిత అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో కూనంనేని మాట్లాడుతూ పాల్వంచ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు. ఎర్త్ యూనివర్సిటీ మంజూరు చేశానని, అలాగే కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఇన్ ఇండియా స్కూల్, ఎర్త్ యూనివర్సిటీలో 50 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ క్రీడా మైదానాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ తో పట్టణవాసులకు విముక్తి కలిగించేందుకు బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల సొమ్ముతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాసిరకం పనులను ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. సకాలంలో పనులను పూర్తి చేసి ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరిగేందుకు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ సుజాత,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కార్పొరేటర్స్ అడిసుమిల్లి సాయిబాబు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి ఈసంశెట్టి పూర్ణచందర్రావు తెలుగుదేశం పార్టీ నాయకులు కనకాల అనంత రాములు గౌతమి కృష్ణ నిమ్మల రాంబాబు సెనగారపు శ్రీనివాసరావు చెరుకూరి శేఖర్ బాబు. నరహరి నాగేశ్వరరావు కమటం సురేష్ రామారావు ఆలపాటి ప్రసాద్ ఆలపాటి లీలావతి ఆదిలక్ష్మి వేములపల్లి శేఖర్ భూక్య విజయ్ లాల్ పాషా వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎల్.ఓ లు, బి.ఎల్.ఏ లు ప్రతి ఓటును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ, జూలై 30 ప్రభాతవార్త:**

ప్రతి పోలింగ్ బూత్ లో బి.ఎల్.ఓ లు, బి.ఎల్.ఎ లు ప్రతి ఓటును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాత పాల్వంచ 46వ డివిజన్ పరిధిలోని 77, 78 పోలింగ్ బూత్ లలో ఓటర్ నమోదును కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో కలిసి కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమానికి ఆఖరి గడువు సమీపిస్తున్నందున నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. అర్హులైన వారి ఓట్లు తొలగిపోకుండా బి.ఎల్.ఓ లు, బి.ఎల్.ఎ లు అప్రమత్తంగా ఉండాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 46వ డివిజన్ సి.పి.ఐ పార్టీ ఇంచార్జ రహ్మాన్, బి.ఎల్.ఓ లు చందార్కర్,వరుణ్ బి.ఎల్.ఏ లు షేక్ ఖాజామీయా, మసనం శరత్, డివిజన్ నాయకులు సయ్యద్ కరీం, షేక్ నజీర్ యాటా నాని, బూసి శ్రీను, ధర్మరాజుల రమేష్, కలీమ్ చావా సామ్రాజ్యం, నాని, సాయి, వీరయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడి హుండీ ఆదాయం రూ.38.98 లక్షలు

## -ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ,జూలై 30,ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో భక్తులు సమర్పించిన హుండీలను బుధవారం లెక్కించారు. మార్చి 21 నుంచి జూలై 29 వరకు నాలుగు నెలల పది రోజుల కాలానికి మొత్తం రూ.38,98,378 హుండీ ఆదాయం వచ్చినట్లు దేవస్థాన అధికారులు వెల్లడించారు.హుండీల్లో మూడు అమెరికన్ డాలర్ నోట్లు,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన 10 దిర్హామ్ ఒక నోటు సహా మొత్తం నాలుగు విదేశీ కరెన్సీ నోట్లు లభించాయి.అలాగే హుండీల్లో వచ్చిన మిశ్రమ బంగారం,వెండి వస్తువులను ప్రత్యేకంగా మూటకట్టి సీలు వేసి తిరిగి భద్రపరిచారు.దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ.విజయ్‌కుమార్,కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు కె.ఆనంద్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగన్నాథపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ అనిత,నాలుగో వార్డు సభ్యుడు బి. కుమార్ నాయక్,దేవస్థాన మాజీ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ధర్మకర్తలు,యూనియన్ బ్యాంక్ మేనేజర్, సిబ్బంది,రూరల్ పోలీస్ సిబ్బంది,వివిధ సేవా సంస్థల ప్రతినిధులు,దేవస్థాన సిబ్బంది కలిపి సుమారు 100 మంది పాల్గొన్నారు.అదే రోజు గురువారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో సువర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హారతి,మంత్రపుష్పం,నివేదన తదితర ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు.అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎ.విజయ్‌కుమార్,అర్చకులు,సిబ్బంది,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కేజ్ వీల్‌తో రోడ్డు ధ్వంసం.. ట్రాక్టర్ యజమానిపై స్థానికుల ఆగ్రహం



**పాల్వంచ,జూలై 30,ప్రభాత వార్త:**

పాల్వంచ మండలంలోని ఓ గ్రామపంచాయతీ పరిధిలో ట్రాక్టర్‌కు అమర్చిన కేజ్ వీల్‌తో రహదారిపై సంచరిస్తూ రోడ్డు ధ్వంసం చేస్తున్న ట్రాక్టర్ యజమానిపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయ పనుల కోసం ఉపయోగించే కేజ్ వీల్‌తో గ్రామ రహదారులపై తిరగడం వల్ల సీసీ,బీటీ రోడ్లు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలు చోట్ల రోడ్డు ఉపరితలం ఊడిపోవడంతో వాహనదారులు,పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత వ్యక్తి దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో మార్పు రాలేదని గ్రామస్థులు వాపోయారు.రహదారులను ధ్వంసం చేస్తున్న ట్రాక్టర్ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిగిన నష్టాన్ని అతనితోనే భర్తీ చేయించాలని వారు డిమాండ్ చేశారు.గ్రామ రహదారుల పరిరక్షణకు అధికారులు వెంటనే స్పందించి కేజ్ వీల్‌తో రోడ్లపై ట్రాక్టర్ల సంచారాన్ని అరికట్టాలని గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు.




# మహిళలకు అండగా చేతన

## -చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

**పాల్వంచ టౌన్, జూలై 30 ప్రభాతవార్త:**




మహిళల ఆర్థిక స్వావలంబనకు చేయూతనందించే లక్ష్యంతో చేతన ఫౌండేషన్ మరియు గూడూరు ట్రస్ట్ ఆర్థిక సహకారంతో, కొల్లి ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు గురువారం చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత కుమారి, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ (ఎడ్యుకేషన్) ఎస్. వెంకటాచారి మాట్లాడుతూ... మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచవచ్చని అన్నారు. సమాజాభివృద్ధిలో సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తూ మహిళా సాధికారతకు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను అందజేసి, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు వెనిగళ్ళ అనిల్ కుమార్, దొడ్డ సీతారామయ్య, చంద్రకాని నవీన్,కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పన, రూప్లా నాయక్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు పప్పు సుబ్బారావు మృతికి కొత్వాల సంతాపం

**పాల్వంచ టౌన్, జూలై 30 ప్రభాతవార్త:**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో సంవత్సరాలు జరిగిన ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన ఉద్యమకారుడు పప్పు సుబ్బారావు అని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉద్యమనేత పప్పు సుబ్బారావు అనారోగ్యంతో బుధవారం మరణించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని 7వ డివిజన్ వెంకటేశ్వర హిల్స్ కాలనీ లోని ఆయన గృహంలోని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సాధనలో నిత్యం తన మిత్రులతో కలిసి కార్యకలాపాలు చేశారన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలనీ, కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి, సంతాపం కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కార్పొరేటర్ రావి రాంబాబు, బేతంశెట్టి వెంకట్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, జర్మలిస్టు లు తోట శ్రీను, అబ్బురామ్, ఇజ్జగాని రవిగౌడ్, బూసి శ్రీనివాస్.., తదితరులు పాల్గన్నారు.

# కమ్యూనిస్టుల బలోపేతమే దేశానికి రక్ష

**బోనకల్, ప్రభాతవార్త :**

మోడీ పాలన తీరుతో దేశంలో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని, ఈ పరిణామం దేశ భవిష్యత్ పై తీవ్ర పరిణామం చూపుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కార్పోరేట్ శక్తులు, దేశ సంపదను తమ గుప్పిట పడుతున్నారని ఆయన ఆరోపించారు. సిపిఐ మధిర, బోనకల్, చింతకాని మండలాల శిక్షణా తరగతులు గురువారం స్థానిక ఎస్ఆర్ కళ్యాణమండపంలో గురువారం జరిగాయి. ముందుగా ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు ఆవిష్కరించారు. బత్తినేని నీరజ ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన ఈ శిక్షణా తరగతుల్లో హేమంతరావు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చేనాడు వందల కోట్లకు పరిమితమైన వారు, దశబ్దకాలంలో వేల, లక్షల కోట్లకు పడగలేత్తారన్నారు. ఆదానీ రూ.800 కోట్లకు పడగలెత్తారని, మోడీ నిర్ణయాలు చాలా వరకు, ఆదానీ కన్నునన్నల్లోనే తీసుకుంటారని హేమంతరావు ఆరోపించారు. ఇప్పుడు ఒక శాతం మంది ధనవంతుల చేతిలో 99 శాతం సంపద కేంద్రీకృతమైనదని అన్నారు. మోడీ పాలన ప్రజలను విస్మరించి సాగుతుందని, ప్రైవేట్ రంగం విరాజిల్లుతుందని హేమంతరావు తెలిపారు. ప్రధానమైన వ్యవసాయ రంగం, సంక్షోభంలో కూరుకుపోతుందని, నిరుద్యోగం పెరిగి పోతుందని, అల్పాదాయ వర్గాల సంఖ్య గణనీయంగా పెరగడం దేశంలో అశాంతికి కారణమవుతుందని అన్నారు. ఇదే సమయంలో మతోన్మాద శక్తులు ఈ దేశాన్ని భక్తి ముసుగులో విచ్ఛిన్నం దిశగా తీసుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోను ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, కాంగ్రెస్ కేవలం మాటలకే పరిమితవుతున్నారన్నారు. ఇచ్చిన హామీలు అమలుకాకపోవడంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. ప్రస్తుత పరిస్థితిలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని, ఇందుకు అనుగుణంగా పార్టీ నిర్మాణ కర్తవ్యాలను నిర్వర్తించాలని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సంసిద్ధులను చేయాలని అన్నారు. శాఖ నిర్మాణం పటిష్టంగా ఉండడంతో పాటు కార్యకర్తలను నిరంతరం పార్టీ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా కార్యచరణ రూపొందిచుకోవాలని హేమంతరావు సూచించారు. పార్టీ ప్రచారం , ప్రజా ఆందోళనలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.



కమ్యూనిస్టు పార్టీ మాత్రమే సామాజిక, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని హేమంతరావు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో పార్టీ కర్తవ్యాలు, ప్రచారం అనే అంశాన్ని జిల్లా కార్యదర్శి దండి సురేష్, భారత జాతీయ ఉద్యమం, కమ్యూనిస్టు పార్టీ పాత్ర అనే అంశాన్ని జమ్ముల జితేందర్ రెడ్డి, కులం, మతం, వర్గపోరాటం అనే అంశాన్ని సింగు నరసింహారావు, ప్రపంచీకరణ, దాని ప్రభావం అనే అంశాన్ని ఏనుగు వెంకటేశ్వరరావు భోదించారు. ఈ శిక్షణ తరగతులలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, ఏనుగు గాంధీ, పావులూరి మల్లికార్జున రావు, ఎంఏ రహీం, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, దూసరి గోపాలరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, జక్కుల రామారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, ఆకెన పవన్ పలువురు సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## గంధం శకుంతల మృతికి పలువురు నివాళులు.

**ఎర్రుపాలెం, జూలై 30: ప్రభాతవార్త.**



మండల కేంద్రం ఎర్రుపాలెంకు చెందిన న్యాయవాది,సీనియర్ పాత్రికేయుడు గంధం శ్రీనివాసరావు మాతృమూర్తి గంధం శకుంతల (86) అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు, న్యాయవాదులు, పాత్రికేయులు, వివిధ రంగాల ప్రముఖులు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గంధం శకుంతల కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. గంధం శకుంతల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని పలువురు ఆకాంక్షించారు.

# అమెరికాలో ఆర్థిక సంక్షేమంతోటే ఇరాన్‌పై యుద్ధం

**బోనకల్, ప్రభాతవార్త :**

అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, దాని నుంచి బయటపడేందుకే ఇరాన్ పై అమెరికా తన మిత్ర దేశమైన ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరగు సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని వీవీఆర్ గార్డెన్ లో సీపీఐ(ఎం) మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ముందుగా సీపీఐ(ఎం) చిరునోముల సీనియర్ నాయకులు వేమ రామయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ శిక్షణా తరగతులకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కిలారు సురేష్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. “జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు వర్తమాన రాజకీయాలు“అనే అంశాన్ని మెరుగు సత్యనారాయణ బోధించారు. ప్రపంచ దేశాలపై ప్రధానంగా కమ్యూనిస్టు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విషం కక్కుతున్నారన్నారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలను కమ్యూనిస్టు దేశమైన చైనా అడ్డుకుంటుందన్నారు. ఇరాన్ కు మద్దతుగా చైనా నిలవటం వల్లే అమెరికా



భయపడిపోతుందన్నారు. ప్రపంచంలో నేడు చైనా, అమెరికా దేశాన్ని ఢీకొట్టే స్థాయికి చేరిందన్నారు. అమెరికా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ప్రతి సందర్భంలోనూ తన ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు దేశాలపై యుద్ధాలకు దిగుతుందన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ సార్వభౌమాధికారాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు తాకట్టు పెట్టాడని ఘాటుగా విమర్శించారు. నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల భారతదేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద విధానాలతో భారతదేశంలో విచ్ఛిన్నకర విధానాలను ముందుకు తీసుకువస్తుందని ఆరోపించారు. ఆ ప్రయత్నాలను కమ్యూనిస్టులుగా మనం తీవ్రంగా వ్యతిరేకిస్తూ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వైఫల్యం ఫలితంగానే బీజేపీ దేశంలో బలపడి అధికారంలోకి వచ్చిందన్నారు. బీజేపీ రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువస్తుందని వీటికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) దేశవ్యాప్తంగా పోరాటాల నిర్వహిస్తుందని స్పష్టం చేశారు.

మతం వ్యక్తిగతం మతోన్మాదం ప్రమాదకరం : సీపీఐ(ఎం) మధిర డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు పాపినేని రామ నర్సయ్య

మతం వ్యక్తిగతమని దీనివల్ల ఎవరికీ, సమాజానికి ఎటువంటి ప్రమాదం లేదని కానీ మతోన్మాదం తీవ్ర ప్రమాదకరమని సీపీఐ(ఎం) మధిర డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామనర్సయ్య తెలిపారు. “మతం మతోన్మాదం“ అనే అంశాన్ని పాపినేని రామ నర్సయ్య బోధించారు. మతాన్ని అడ్డం పెట్టుకొని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతోందని విమర్శించారు. హిందూ మతం పేరుతో దేశాన్ని విభజించేందుకు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు అందులో భాగమే రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. మతం చాలా ఆకాశవంతంగా ఉంటుందని కానీ సమస్యలను మాత్రం పరిష్కారం చేయదు అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో కష్టాలు పెరుగుతాయని దాని ఫలితంగానే మతం వైపు ప్రజలు మల్లుతున్నారన్నారు.

## అనుమానాస్పద వ్యక్తులపై సమాచారం అందించాలి.

### –శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

### –మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవ అవగాహన



**ఖమ్మం వైద్య విభాగం,జూలై30 (ప్రభాత వార్త):**

అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించడం ప్రతిపౌరుడి బాధ్యత అని శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు,చింతకాని పోలీస్ స్టేషన్ ఎస్ఐ గజ్జెల నరేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి, అది సమాజంపై చూపే దుష్ప్రభావాలు, పిల్లలు మరియు మహిళలు ఎదుర్కొనే ప్రమాదాలు, అపరిచితుల మాటలను నమ్మకూడదనే జాగ్రత్తలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. పిల్లల భద్రత కోసం కుటుంబ సభ్యులు, పాఠశాలలు, పోలీసులు, సమాజం అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు శాఖ సిబ్బంది, శ్రీరక్ష హాస్పిటల్ బృందం సభ్యులు,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మానవ అక్రమ రవాణాపై చైతన్యం పెంపొందడంతోపాటు,తమ భద్రతపై అప్రమత్తంగా ఉండాలనే బాధ్యతను గుర్తు చేసింది.

# యూపీఎస్సీఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఖమ్మం కలెక్టరేట్ జూలై30(ప్రభాత వార్త)**

ప్రభుత్వం ప్రతిభావంతులైన బీసీ యువతకు కల్పిస్తున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్-2027 ఉచిత కోచింగ్ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకుని, సివిల్ సర్వీసుల లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో దీర్ఘకాలిక ఉచిత కోచింగ్ వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. సమాజ అభివృద్ధికి పరిపాలనలో ప్రతిభావం తులైన యువత భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ కోచింగ్‌ను అంది స్తూ, బీసీ విద్యార్థులకు అండగా నిలుస్తోంద న్నారు. గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన యువత కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత సర్వీసులను లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగేందుకు ఈ కోచింగ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 2026, ఆగస్టు 24 నుంచి 2027, మే నెల వరకు పూర్తిగా ఉచిత కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు. నాణ్య మైన బోధనతో పాటు, కోచింగ్ సామగ్రి, గ్రంథా లయ సదుపాయం, కరెంట్ అఫైర్స్ మెటీరి యల్, అనుభవజ్ఞులైన అధ్యాపకుల శిక్షణ, రెగ్యులర్ పరీక్షలు, మాక్ టెస్టులు, వ్యక్తిత్వ వికాస శిక్షణ, ఇంటర్వ్యూ మార్గదర్శకత్వం వంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా కల్పిస్తోందన్నారు.ప్రభుత్వకోచింగ్ కార్యక్రమానికి మొత్తం150 మంది అభ్యర్థులను ఎంపిక చేయను న్నట్లు తెలిపారు. వీరిలో 100 మందిని ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష ద్వారా, మరో 50 మందిని ఇప్పటికే యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల నుంచి ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు స్టైపెండ్, అదనంగా ఒకేసారి పుస్తకాల గ్రాంట్ అందజేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన విద్యార్థులకు కూడా ఈ సమాచారాన్ని చేరవేసేందుకు అధికా రులు ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని సూచించారు. .ఈ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా విభాగంలో డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, బీసీ,ఎస్సి, ఎస్టీ వర్గానికి చెందినవారై ఉండాల న్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఆగస్టు 7 వరకు కొనసాగుతుందని, ఆగస్టు 16న ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఆగస్టు 19న ఫలితాలు, ఆగస్టు 21 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆగస్టు 24 నుంచి తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అర్హతలు, ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలను టీజీ బీసీ స్టడీ సర్కిల్ అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించి గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ప్రజల సంక్షేమంతో సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది...**

**ఎమ్మెల్యే జారే ఆదినారాయ2 కోట్లు 97 లక్షలు 80 వేలు వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**

**రైతుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు**

*అన్నపురెడ్డిపల్లి,జులై 30(ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ గృహనిర్మాణ. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. అన్నపురెడ్డిపల్లి మండలంలో విస్తృతంగా గురువారం పర్యటించారు. పల్లెల అభివృద్ధిలో భాగంగా గుంపెన నరసాపురం భీమునిగూడెం పెద్దిరెడ్డిగూడెం గ్రామాల్లో ప్రభుత్వ వ్యయం 2 కోట్లు 77 లక్షలు 80 వేలు రూపాయలుతో మంజూరైన సిమెంట్ కాంక్రీట్ రోడ్లు అంతర్గత నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. భీమునిగూడెం గ్రామంలో రూపాయలు 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయంను ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో మంత్రి పొంగులేటి ప్రారంభోత్సవం చేయించారు. పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. నర్సాపురం గ్రామంలో అంగన్వాడీ రెండవ కేంద్రం భవనం మంజూరుకు ఇచ్చిన వినతిపత్రంను స్వీకరించారు. నర్సాపురం,నామావరం రెవెన్యూ పరిధిల్లోని సర్వే నెంబర్లల్లో పట్టాదారు పాస్ పుస్తకాలు లేని రైతులు. విన్నవించుకున్న విషయంపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందించి. రైతుల సమస్యను సత్వరమే పరిష్కరించాలని. సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి. వారం రోజుల్లో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.

**రెవెన్యూ గృహనిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం.సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారత. రైతుల సంక్షేమం. పేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదల.గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు.రాష్ట్రంలో పూరిగుడిసెలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని హితవుపలికారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గ్రామాల్లో సీసీ రోడ్లు.తాగునీటి సౌకర్యాలు. డ్రైనేజీలు. గ్రామపంచాయతీ భవనాలు వంటి మౌలిక వసతులను బలోపేతం చేస్తూ సమగ్ర అభివృద్ధి సాధిస్తున్నామని మంత్రి అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఎమ్మెల్యే జారే ఆదినారాయ**

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రహదారులు. గ్రామపంచాయతీ భవనాలు.తాగునీటి సౌకర్యాలు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు

**.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు. గ్రామీణ రహదారులు.గ్రామపంచాయతీ భవనాలు. తాగునీటి సౌకర్యాలు.డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షి స్తున్నరన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు.వాగులు వంకలు. రహదారులు. కల్వర్టుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్పీ రోహిత్ రాజు,అడిషనల్ డిఆర్డిఓ రవి, కొత్తగూడెం ఆర్డిఓ మధు, జడ్పీ సీఈవో నాగలక్ష్మి ృ ,హౌసింగ్ పిడీ సవేయ్ రామ్, హౌసింగ్ డిఈఈ ఎస్కె ఖలీల్, జిల్లా పంచాయతీ అధికారి అనూష, పంచాయతీరాజ్ శాఖ డీఈ శ్రీధర్,ఈఈ శ్రీనివాసరావు, అన్నపురెడ్డిపల్లి తహశీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో ధరావతు లక్ష్మీ ృరాజేశ్వరి,పంచాయతీరాజ్ ఏఈ తన్నీరు శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ రాము, అగ్రికల్చర్ ఏఓ అనుష, టీజీఎస్పీడీసీఎల్ ఏఈ సాయితరుణ్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,సర్పంచులు సడియం కృష్ణ, సున్నం నాగభూషణం,పోతిన నీల, నాయకులు వేముల రమణ, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి,పర్సా వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ హెచ్ పి ఎస్ ప్రపంచ గిరిజన దినోత్సవ గోడపత్రికలు ఆవిష్కరణ

*జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 30:*

లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 9న కొత్తగూడెం పట్టణంలో జరగనున్న ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం బేతాళపాడు గ్రామపంచాయతీలో నాయకులు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లి తండా వేదికగా జరిగే వేడుకలకు గిరిజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగబద్ధమైన గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు, గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు గిరిజనులందరూ సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వేడుకల సందర్భంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు వంటి పలు అంశాలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు మంగీలాల్ నాయక్, మోహన్ నాయక్, హర్సింగ్ నాయక్, బిచ్చునాయక్, లక్ష ్మణ్ నాయక్, సుగుణరావు, కిషన్ నాయక్, రమేష్, వెంకటి, లక్ష్మి ృ తదితరులు పాల్గొన్నారు.






## అంగన్వాడి చిన్నారులకు తొలిముద్ద పంపిణీ

**28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ప్రారంభం**

*కొత్తగూడెం టౌన్, జూలై 30 ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రైటర్‌బస్తీ–గొల్లగూడెం అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన ఖితొలిముద్దఖి పంపిణీ కార్యక్రమాన్ని 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ృ



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించి, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రీస్కూల్ విద్య, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కేంద్రంలోని చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేసి, వారి విద్యాభ్యాసంలో ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి, నాగమణి, ఆర్‌పీలు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీతారామ కెనాల్ గోదావరి నీళ్లతో చెరువులను నింపాలి

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు డిమాండ్**

*జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 30:*

సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లతో మండలంలోని చెరువులను నింపాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యదర్శి భానోతు ధర్మ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పాపకొల్లు దండాల చెరువు, జూలూరుపాడు కప్పలకుంట, కొత్తూరు శనగ చెరువు, గుండెపుడి జమ్మికుంట చెరువు, పడమట నర్సాపురం గోపాలకుంట చెరువు, కాకర్ల ఎర్ర చెరువులపై ఆధారపడి ప్రత్యేక ఆయకట్టు రైతాంగం వందల ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తుందని అన్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావం కారణంగా వ్యవసాయ తరుణం మించి పోతున్నా కానీ చెరువుల్లో చుక్కనీరు లేకపోవడంతో రైతులు పంటలు సాగు చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న సీతారామ ప్రాజెక్టు కెనాల్ ద్వారా గోదావరి నీళ్లను ఖమ్మం జిల్లాకు పాలకులు తరలించుకు పోవడం బాధాకరమన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టు ద్వారా ఇక్కడి పంటలకు సాగునీరు అందించడంపై దృష్టి సారించకుండా పాలకులు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అంతేగాక గోదావరి జలాల వినియోగంలో జూలూరుపాడు మండలానికి అన్యాయం జరుగుతున్నా కానీ ఈ ప్రాంతంలోని అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే భూ సర్వేలను పూర్తి చేయడంతో పాటు, మండలంలోని ప్రధాన చెరువులను సీతారామ కాలువల ద్వారా గోదావరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయకట్టు రైతులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి తోటకూరి నరేష్, మండల అధ్యక్షుడు లింగాల వీరభద్రం, నాయకులు రాయల సిద్ధు, నాగేశ్వరావు, గోపి, సుబ్బారావు, రాజేష్ పాల్గొన్నారు.



# ఫార్మాసిస్ట్ ఉద్యోగాలకు 400 పైగా అభ్యర్థులు

## కమిటీ లేకుండా ఇంటర్వ్యూలు

**ఖమ్మం వైద్య విభాగం, (ప్రభాత వార్త)**







ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో మూడు పోస్టుల కోసం నాలుగు వందలు పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. జీజీహెచ్‌లో ఫార్మసిస్ట్ కొరత కారణంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం పత్రికలలో ప్రకటన వెలువడగా గురువారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మూడు ఫార్మసిస్ట్ పోస్టుల కోసం జిల్లా నలుమూలల నుంచి అభ్యర్థులు వచ్చారు. వీరిలో వికలాంగులు, 7 నెలలు పసికందు పిల్లలను ఎత్తుకొని మరి వచ్చారు. గురువారం ఉదయం 11 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇది ఇలా ఉంటే ఒక్కరోజులోనే 400 మందికి ఆగమేఘాల మీద ఇంటర్వ్యూలు నిర్వహించడం ఏందో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూలు నిర్వహించాలంటే కనీసం అభ్యర్థులకు రెండు రోజులయినా గడువు ఇవ్వకుండా ఇంటర్వ్యూలు ఎందుకు నిర్వహిస్తున్నారో ఆసుపత్రి అధికారులు ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదు.

**... కమిటీ లేకుండానే ఇంటర్వ్యూలు?**

జీజీహెచ్‌లో ఖాళీగా ఉన్న మూడు ఫార్మసిస్ట్ పోస్టుల కోసం ఎలాంటి రిక్రూట్‌మెంట్ కమిటీ లేకుండానే ఆసుపత్రి వర్గాలే ఇంటర్వ్యూలు నిర్వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో ఏ ప్రభుత్వ శాఖల అవుట్‌సోర్సింగ్ ద్వారా రిక్రూట్‌మెంట్ చేయాలంటే రిక్రూట్‌మెంట్ కమిటీ ఉంటుంది. జీజీహెచ్‌లో నిర్వహించే ఫార్మసిస్ట్ పోస్టుల కోసం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి ఏడీ, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్, ఆసుపత్రి ఫార్మసిస్ట్ అధికారుల ద్వారా వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూకు ఎంపిక చేసిన విధానంలో ఎలాంటి అర్హతలు తీసుకుంటున్నారో తెలియని పరిస్థితి. రిక్రూట్‌మెంట్ కమిటీలో ఎంప్లాయ్‌మెంట్ అధికారి ఉంటే పారదర్శకంగా ఉంటుందని ఇంటర్వ్యూకి వచ్చిన అభ్యర్థులు చెబుతున్నారు. చూడాలి ఆసుపత్రి వర్గాల అధికారులు ఎలాంటి అర్హతలు ప్రకారం గా నియమకాలు చేస్తారో వేచి చూడాల్సిందే.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రియదర్శిని విద్యార్థినులు

## -నషాముక్త్ యువ-వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ

**ఖమ్మం విద్యావిభాగం, (ప్రభాతవార్త):**



ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్వర్ణభారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన “నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్“ జిల్లా స్థాయి పోటీల్లో ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి అత్యధిక బహుమతులను కైవసం చేసుకున్నారు. పలు విభాగాల్లో విజేతలుగా నిలిచి, హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కె. నవీన్ బాబు విద్యార్థినుల కృషిని అభినందిస్తూ, వారి క్రమశిక్షణ, అంకితభావం ప్రతిభ ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే ఉత్సాహంతో పాల్గొని కళాశాలకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే సాంస్కృతిక, సామాజిక మరియు సహపాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనేలా కళాశాల నిరంతరం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ విజయం వెనుక అధ్యాపకుల కృషి, మార్గదర్శకత్వం, విద్యార్థినుల పట్టుదల ప్రధాన కారణాలని పేర్కొన్నారు. అకాడమిక్ డైరెక్టర్ ఎ. వెంకటరమణ మాట్లాడుతూ అన్ని విభాగాల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. విద్యార్థినుల ఈ విజయం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నృత్య విభాగంలో మొదటి స్థానంలో సిహెచ్ తేజశ్రీ బృందం, నుక్కడ నాటక్ విభాగంలో మొదటి స్థానంలో ఎం గోపిక బృందం, పెయింటింగ్ విభాగం లో మొదటి స్థానంలో సిహెచ్ లక్ష్మీ ్ర ప్రసన్న, ఎలక్యూషన్ విభాగంలో మొదటి విభాగంలో బి రమ్యశ్రీ, స్లోగన్ రైటింగ్ విభాగంలో మొదటి స్థానంలో ఏ అనన్య, మరియు రెండో స్థానంలో బి రమాశ్రీ, స్లామ్ పోయెట్రీ విభాగంలో రెండో స్థానంలో జై గౌతమి, రీల్/షార్ట్ ఫిలిం విభాగంలో రెండవ స్థానంలో ఎన్ వెన్నెల బృందం, విజేతలుగా నిలిచి హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శివ రామకృష్ణ, కల్చరల్ ఇన్‌చార్జ్ ఆర్.వి.ఎన్.ఎస్. ప్రసాద్ విద్యార్థినులను పాల్గొన్నారు.

# గులాబీ జెండాను కూల్చే శక్తి ఎవరికీ లేదు

## రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనే ధైర్యం లేకనే దాడులు -విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు

**ఖమ్మం అర్బన్, జులై 30(ప్రభాత వార్త):**



గులాబీ జెండాను కూల్చే శక్తి ఎవరికీ లేదని, రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనే ధైర్యం లేక పార్టీ దిమ్మలపై దాడులు చేస్తున్నారని, ఖమ్మం నగర 8వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నూతనంగా నిర్మించిన గులాబీ గద్దెను రాత్రికి రాత్రే ధ్వంసం చేశారని మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసినా మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనే ధైర్యం లేక, పార్టీ గుర్తులు, నిర్మాణాలపై దాడులకు పాల్పడటం కాంగ్రెస్ అసహన రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. గులాబీ జెండాను కూల్చే శక్తి ఎవరికి లేదు...ప్రజల గుండెల్లో ఉన్న బీఆర్ఎస్‌ను చెరిపేయడం ఎవరి వల్లా కాదు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడరు . ప్రజల పక్షాన మా పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బచ్చు విజయ్‌కుమార్, బత్తుల మురళి, కూరాకుల వలరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, దేవభక్తుని కిశోర్‌బాబు, గొల్లపూడి రాంప్రసాద్, సురేశ్ నాయక్, వీరేందర్ గౌడ్, షకీనా, మాటేటి కిరణ్, ఉస్మాన్, వేగినాటి మధు, భూక్యా అశోక్, సద్దాం దినేష్, సతీష్, రమేశ్, కొమరయ్య, మల్లేష్, వెంకన్న, గాంధీ, మందనపు నరేష్, రమేశ్, ఉపేందర్, వెంకట్, ప్రవీణ్, రాజ్‌కలక్ష్మీ ్ర, బిక్ష ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆధార్ తప్పనిసరి

**ఆలేరు, జూలై 30 (ప్రభాతవార్త):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలని జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగారు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన యూడైస్ వర్క్‌షాప్‌తో పాటు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంకా ఆధార్ కార్డు లేని విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకుని వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.




## నగరంలో పారిశుధ్యంపై నిర్లక్ష్యం వీడాలి. మాజీమంత్రి పువ్వాడ సూచన

**ఖమ్మం అర్బన్, జూలై 30(ప్రభాతవార్త):**



వర్షాకాలం నేపథ్యంలో ఖమ్మం నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. నగరంలో పలుచోట్ల చెత్త పేరుకుపోవడం, మురుగు కాలువలు పూడుకుపోవడం, వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన సదుపాయాలు కల్పించి, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అన్నారు. వర్షాకాలంలో పారిశుధ్యంపై నిరక్ష ్యంl ప్రదర్శిస్తే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. నిల్వ నీరు ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా మందుల పిచికారీని క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు. వర్షాకాలంలో ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని పేర్కొన్న మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు పనిచేయాలని, పారిశుధ్యంపై ఎలాంటి నిరక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గుంటు మల్లేశ్వరస్వామి ఆలయ ఈవోకి పదోన్నతి.

**ఖమ్మం కల్చరల్, (ప్రభాతవార్త) జూలై 30.**



ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డులో ప్రసిద్ధ స్వయంభు శ్రీ భ్రమరాంబ సమేత, గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానం ఈవో చుండూరి రామకోటేశ్వరరావుకు గ్రేడ్.3 ఈవోగా పదోన్నతి లభించింది. బుధవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖ, దేవాదాయ, ధర్మాదాయ రాష్ట్ర కమిషనర్ ప్రగడ హనుమంతరావు చేతుల మీదుగా పదోన్నతి పత్రాన్ని అందుకున్నారు. గత 33సంవత్సరాలుగా దేవాదాయ, ధర్మాదాయ శాఖలో క్రమశిక్షణతో, భక్తి, శ్రద్ధలతో తన పని తను చేసుకుంటూ సౌమ్యునిగా పేరు పొంది, దేవాలయానికి వచ్చే భక్తులకు, పురోహితులకు పండుగ శుభ సందర్భాలలో అవసరానికి అన్ని సమకూర్చుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటూ అందరి మనన్ని పొందారు. అంచలంచెలుగా ఎదుగుతూ పదోన్నతి పొందిన సందర్భంగా రామకోటేశ్వరావును ఆలయ అర్చకులు కృష్ణశర్మ, వీరభద్రశర్మ, ఆలయ చైర్మన్ మాడిశెట్టి. మదన్‌మోహన్, తోటకూరి. వెంకటేశ్వర్లు, బంధుమిత్రులు తదితరులు అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా పదోన్నతి పొందిన ఈ.వోల అందరికీ కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్ ఇవ్వనట్లు తెలియజేశారు.

## పేకాటలో పట్టుబడిన కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త. జులై 19న**

వేంసూర్ మండలం అమ్మపాలెం గ్రామ శివారు ప్రాంతంలో కంచర్ల వెంకటేశ్వరరావు జయం, శ్రీహరి అనే ఆర్గనైజర్ల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై వేంసూర్ ఎస్సై కవిత, పోలీస్ సిబ్బంది దాడి చేసి 22 మంది పై కేసు నమోదు చేశారు. దాడిలో ఏఆర్ కానిస్టేబుల్ (డ్రైవర్ సత్తుపల్లి టౌన్ పిఎస్) మహమ్మద్ ఇమ్రాన్ షరీఫ్ కూడా పట్టుబడ్డారు. దీంతో విధినిర్వహణలో నిర్లక్ష్యం, శాఖా పరమైన నియమాలను ఉల్లంఘించిన కారణంగా నిందితుడైన కానిస్టేబుల్ మహమ్మద్ ఇమ్రాన్ షరీఫ్ ను సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీచేశారు.

## ప్రధాన రహదారిపై భారీ గుంతలు.

## దుగినేపల్లి సమీపంలో కల్వర్టు కుంగి భారీ గుంత





**.పినపాక, ప్రభాత వార్త, జులై 30.**

మణుగూరు నుంచి ఏటూరునాగారం వెళ్లే ప్రధాన రహదారి మండల పరిధిలో రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతోంది.గొట్టెల, పాండురంగపురం, జానంపేట,దుగినేపల్లి గ్రామాల పరిధిలో ప్రధాన రహదారిపై అనేక చోట్ల భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులు నిత్య ప్రయాణం చేయాలి అంటే పెద్ద సమస్యగా ఏర్పడుతుంది. దుగినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిగూడెం గ్రామ సమీపంలో కల్వర్టు కుంగిపోవడంతో రహదారిపై పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రహదారిపై ఉన్న గుంతలు నీటితో నిండిపోవడంతో వాటి లోతు కనిపించక వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన ప్రయాణికులలో, వాహనదారులలో నెలకొంది.కర్రకు ఫ్లెక్స్ కట్టి ప్రమాద సూచిక ఏర్పాటు చేసిన గ్రామస్తులు.రెడ్డిగూడెం సమీపంలోని భారీ గుంత వద్ద ప్రమాదాలు జరగకుండా స్థానిక గ్రామస్థులు స్పందించి కర్రకు ఫ్లెక్స్ కట్టి ప్రమాద సూచికను ఏర్పాటు చేశారు.ప్రజలే హెచ్చరికలు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి రావడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు అధికారుల తీరును విమర్శిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం ఈ ప్రధాన రహదారిపై నిత్యం అధిక లోడుతో ఇసుక లారీలు,బొగ్గు రవాణా వాహనాలు తిరగడం వల్లే రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని ఆరోపిస్తున్నారు.భారీ వాహనాల రాకపోకలతో రోడ్డు పలుచోట్ల కుంగిపోయి గుంతలు ఏర్పడ్డాయని, వర్షాలతో పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆర్ అండ్ బి అధికారుల కళ్ళకు గంతలు.గొట్టెల, పాండురంగపురం, జానంపేట,దుగినేపల్లి గ్రామాల పరిధిలో రహదారిపై అనేక చోట్ల భారీ గుంతలు ఏర్పడినా సంబంధిత ఆర్అండ్‌బీ శాఖ అధికారులు ఇప్పటివరకు తాత్కాలిక మరమ్మతులు సైతం చేపట్టకపోవడంపై ప్రజలు,ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "రోడ్డు గుంతలతో ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది?", "ప్రజల ప్రాణాలకు విలువ లేదా?", "ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చడానికి అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?", "ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్న స్పందన ఎందుకు లేదు?" అంటూ అధికారులను ప్రశ్నిస్తున్నారు.అయితే ప్రజలు అడుగుతున్న ఈ ప్రశ్నలకు సంబంధిత ఆర్అండ్‌బీ అధికారుల నుండి సమాధానం లేకపోవడం గమనార్హం. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రెడ్డిగూడెం సమీపంలో కుంగిపోయిన కల్వర్టుకు అత్యవసర తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాటు మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చివేసి,శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు,ప్రయాణికులు, వాహనదారులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీఓ సంకీర్త్.



**పినపాక, ప్రభాత వార్త, జులై 30.**

మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఎంపిడిఓ సంకీర్త్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న భోజనం, పారిశుధ్యం,తాగునీటి సౌకర్యం,వసతి, హాజరు రికార్డులను అయన పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని హాస్టల్ వార్డెన్ గుంటుపల్లి సతీష్ కు సూచించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు నాణ్యమైన వసతి సేవలు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అలివేలు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితుడికి రూ. 2.06 లక్షల ఆర్థిక సాయం



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30:**

ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై ప్రాణాపాయం నుండి బయటపడిన మణుగూరు మండలం శివలింగాపురం గ్రామానికి చెందిన ఫ్లెక్సీ షాప్ నిర్వాహకుడు ఎస్ సంతోష్ ను తెలంగాణ ఫ్లెక్స్ ప్రింటర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ నాయకులు పరామర్శించారు. గురువారం వారి స్వగృహంలో సంతోష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, రాష్ట్ర కమిటీ తరఫున రూ. 2,06,600 ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. బాధితుడి పరిస్థితి చూసి చలించిపోయిన నాయకులు, నిరుపేద కుటుంబానికి తమ వంతుగా తోడ్పాటు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నరేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, సహాయ కార్యదర్శి వాసు, కోశాధికారి ఖదీర్, అసోసియేట్ మెంబర్ బండ కుమార్, మణుగూరు యూనియన్ నాయకులు కొలిపాక ప్రభాకర్, పులిపాటి భద్రం, రాపర్తి రవి, హనుమంతు శ్రీనివాస్, మహేష్, పులిపాటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నిర్లక్ష్యం తగదు: సుధాకర్

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30:**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు . గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చేపల మార్కెట్, చర్చి బజార్ ప్రాంతాల్లో వరద ఇబ్బందుల నివారణకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిధులతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం పూర్తయినా, అప్రోచ్ పనులు సరిగా చేయలేదన్నారు. బ్రిడ్జి ఇరువైపులా చెరువు మట్టి, కాలువ పూడిక పోయడంతో వర్షానికి నీరు నిలిచి ప్రాంతమంతా బురదమయంగా మారిందన్నారు. దీంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఏఈ వెంటనే స్పందించి నిలిచిన నీటిని తొలగించి, రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు కన్నెబోయిన ప్రసాద్, ఆదరణ రాములు, నారాయణ, నరసింహారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విప్పల గుంపులో ఉచిత వైద్య శిబిరం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30:**



మండల పరిధిలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామమైన విప్పల గుంపులో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య సిబ్బంది గృహ సందర్శన చేసి జ్వర సర్వే నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా నీరు కలుషితమై వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకుంటూ కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ పరంగిని, సబ్ యూనిట్ ఆఫీసర్ వీరాస్వామి, రాంప్రసాద్, కృష్ణ, కౌసల్య, మనీషా, పద్మ పాల్గొన్నారు.

## నేడు మణుగూరులో వాహనాల వేలం పాట

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30:**

మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 31శుక్రవారం ఉదయం 11:00 గంటలకు వేలం పాట నిర్వహించ నున్నట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సీ హెచ్ రాజిరెడ్డి తెలిపారు. ఈ వేలంలో ఒక ఆటో, 6 ద్విచక్ర వాహనాలు ఉంటాయని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు శుక్రవారం ఉదయం 10:00 గంటల లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని ఆయన తెలిపారు.




## ఎమ్మెల్యే పాయం ను కలిసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30:**



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన (ఎఫ్ఏసీ) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్య గురువారం మణుగూరులోని క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. కళాశాలలో లైబ్రరీ లేకపోవడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, పోటీ పరీక్షలకు, డిగ్రీ కోర్సులకు ఉపయోగపడేలా లైబ్రరీని ఏర్పాటు చేయాలని, అలాగే కళాశాల ఆవరణలో గ్రావెల్ పోయించి చదును చేయించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, త్వరలోనే కళాశాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సహజ వ్యవసాయంపై అవగాహన సదస్సు



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30:**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం కూనవరం గ్రామపంచాయతీలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి, పత్తి పంటల్లో జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం వంటి సహజ పద్ధతుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రసాయనాలు తగ్గించడం ద్వారా నేల సారవంతత, పంట నాణ్యత పెరిగి పెట్టుబడి వ్యయం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి. తాతారావు, మండల వ్యవసాయ అధికారి వడియాల రాహుల్ రెడ్డి, ఏఈవో ఎస్. హారిక, ఉద్యానవన అధికారి సాయి కృష్ణ, సర్పంచ్ ఎనిక శ్వేత తదితరులు పాల్గొన్నారు

## సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల పట్ల హర్షం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30:**

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల అంశంలో సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంపై పినపాక ఎమ్మెల్యే, శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన గురువారం ప్రభాతవార్త తో మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖమ్మం జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల కృషి ఫలితంగానే ప్రాజెక్టుకు మార్గం సుగమమైందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో 36.37 టీఎంసీల నీటి నిల్వ, 6.74 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 282.80 మెగావాట్ల జలవిద్యుత్ లభిస్తుందని పేర్కొన్నారు.మరోవైపు, రానున్న 36 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పినపాక నియోజకవర్గ ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటేందుకు ప్రయత్నించవద్దని కోరారు. అన్ని శాఖల అధికారులు తమ స్థానాల్లో అందుబాటులో ఉంటూ, ప్రజలకు సహాయక చర్యలు అందించాలని ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మానవ అక్రమ రవాణా నివారణ అవగాహన ద్వారానే సాధ్యం

## . షీటీం సీఐ శ్రీనివాస్.

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

మానవ అక్రమ రవాణాను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే అవగాహన ద్వారానే సాధ్యమవుతుందని షీ టీం మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ శివ నాదుల శ్రీనివాస్ అన్నారు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జూలై 30 సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ మరియు పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా మొత్తం బాధితులలో 26 మంది పిల్లలే అని 71 శాతం మంది మహిళలు మరియు యుక్త వయసు బాలికలు అని ఆందోళన వ్యక్తం చేశారు నిరుద్యోగులు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఉపాధి కోసం వలస వెళ్లేవారు కూడా అత్యంత ఎక్కువ ప్రమాదం లో ఉంటారని గ్రామాలలో పాఠశాలలో కమ్యూనిటీ మీటింగ్లలో ఈ అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలని చర్చలు నిర్వహించాలని అన్నారు. మరో అతిథి




రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సీఐ సురేష్ గౌడ్ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలబాలికలు సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగిస్తూ తమ యొక్క విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయాన్ని సద్వినియోగం చేసుకొని సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల యొక్క ఆకాంక్షలను అర్థం చేసుకొని చక్కగా చదివి జీవితంలో రాణించాలని పిలుపునిచ్చారు. మరో అతిథి బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి భారతరాణి మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చని సమాజంలో మంచి పౌరులుగా రాణించి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన బాధ్యతగల పౌరులుగా విద్య మాత్రమే తీర్చిదిద్దుతుందని తెలిపారు బాలల సంక్షేమ కమిటీ ద్వారా బాలలకు అందించే సేవలు గురించి వివరించారు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఫోన్ చేసి తెలపాలన్నారు ఏఐడీ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ 2013 నుంచి ఐక్యరాజ్యసమితి జూలై 30 ని మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం గా జరుగుతుందని అన్నారు. మానవ క్రమ రవాణా అనేది ప్రస్తుతం స్కూముల ద్వారా కూడా జరుగుతుందని ఆ ట్రాప్ లో ఎవరూ పడవద్దని తెలిపారు. అప్రమత్తంగా ఉంటూ అనుమానాస్పదంగా ఉంటే పోలీసు వారికి తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ ఏ హెచ్ టి యు సభ్యులు భాస్కర్ ,షీ టీం కానిస్టేబుల్ రుక్మిణి, సభ్యులు రాందాస్ రవిచంద్ర రవీంద్ర భాస్కర్, పారాలీగల్ వాలంటీరు మాధవి లత నయా బజార్ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

---

## వర్షానికి కూలిన పూరిగుడిసె తప్పిన ప్రాణాపాయం.



**పినపాక, ప్రభాత వార్త, జూలై 30.**

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామానికి చెందిన గాంధర్ల సమ్మయ్య పూరి గుడిసె ఒక్కసారిగా కూలిపోయింది. గుడిసె కూలే సమయంలో కుటుంబ సభ్యులు అప్రమత్తమై వెంటనే బయటకు రావడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది. ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. నిత్యావసర సామగ్రి దెబ్బతినడంతో బాధిత కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రభుత్వం స్పందించి తక్షణ సాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.

## అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం విజయవంతం చేయాలి.

**.పినపాక, ప్రభాత వార్త, జూలై 30.**

ఆగస్టు 9 న భద్రాద్రి జిల్లాలోని అన్ని ఆదివాసీ గ్రామాలలో గూడెంలలో ఆకుపచ్చని ఆదివాసీ జెండాను ఎగరవేసి ఆదివాసీ హక్కుల అమలే లక్ష్యంగా ఉద్యమ స్ఫూర్తిని సాటి చెప్పాలని జిల్లా జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం అధ్యక్షులు గొగ్గెల రామకృష్ణ దొర ఆదివాసీలకు పిలుపునిచ్చారు.



అంతర్జాతీయంగా ఆదివాసీ జాతి,తెగల సమూహాలను గుర్తిస్తూ ఐక్యరాజ్యసమితి 1982 ఆగస్టు 9 న అంతర్జాతీయంగా ప్రత్యేక భాష,ఆచార కట్టుబాట్లు,సంస్కృతి, సాంప్రదాయాల వ్యవహార శైలి,జీవన విధానాన్ని, అనుసరించి ప్రవచవ్యాప్తంగా ఉన్నా ఆదివాసుల ఆత్మగౌరవం కాపాడటం కోసం ఈ దినోత్సవం ప్రకటించడం జరిగిందన్నారు. ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, ఆదివాసీ మహిళా సంఘాలు,ప్రజా సంఘాలు,రైతు సంఘాలు, ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మాదకద్రవ్యాలు,యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు.



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 30:**

అశ్వాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మాదకద్రవ్యాల నిర్మూలన,యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని స్టూడెంట్ కౌన్సిలర్ సి.హెచ్.వీరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు,ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు.ర్యాగింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పరస్పర గౌరవంతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషుబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితానికి బంగారు భవిష్యత్తును నిర్మించుకునే కీలక సమయమని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, విలువలు,క్రమశిక్షణతో ముందుకు సాగితే తల్లిదండ్రులకు,కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వానమాముల పీఠాధిపతి మధురకవి వానమామలై జియర్ స్వామి స్వామి రాక

**యాదగిరిగుట్ట జూలై 30, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం సాయంత్రం వానమామల పీఠాధిపతి మధురకవి వానమామలై జియర్ స్వామి స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయముఖ ద్వారం నుండి లోనికి వచ్చి బలిపీఠానికి ధ్వజస్తంభానికి ప్రదక్షిణాలు గావించారు. దర్భాలయంలోని స్వామి అమ్మ వాళ్లకు బంగారు పుష్పాలతో సువర్ణ పుష్పార్చన చేశారు అర్చకులు ఆలయ మర్యాదలతో పుష్పాలు పండ్లను సమర్పించారు అనంతరం ఆయన ఆలయ అర్చకులకు వివిధ రకాల పుష్పాలను పనులను అందించారు ఈ కార్య క్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్, ఆలయ ప్రధాన అర్చకులు కాండూరు వెంకటాచార్యు లు, సురేంద్రాచార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యు లు, మాధవాచార్యులు, శ్రీనాథ ఆచార్యులు వెంట ఉన్నారు.




## మహిళలే గ్రామాభివృద్ధికి వెన్నెముక



**ఇల్లందు అర్బన్, జూలై 30, ప్రభాతవార్త:**

గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు అన్నారు. శుక్రవారం విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు అధ్యక్షతన మహిళా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామంలో ఉన్న పలు



సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మహిళలు ప్రస్తావించిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే 55 సంవత్సరాలు దాటిన మహిళలను కూడా స్వయం సహాయక సంఘాలుగా ఏర్పాటు చేసి పొదుపు కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, 14 సంవత్సరాలు దాటిన బాలికలను కిశోర్‌బాల గ్రూపులుగా ఏర్పాటు చేయాలని గ్రామంలోని వీవోలకు సూచించారు. గ్రామంలో త్వరలోనే వీవో భవనం నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకొని, సంబంధిత అధికారులతో చర్చించి భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్, ఉపసర్పంచ్ గూడెల్లి రేణుక, వార్డు సభ్యులు మల్లిక, కళావతి, వసంత, హరిసింగ్, సదా, వీవోలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతి కై నేను సైతం అంటూ మరో దాత.

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 30:**



నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యనభ్యసిస్తూ పాఠశాల కు నెల్లిపాక గ్రామం నుండి కిలోమీటర్ పైగా నడచివస్తున్న విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం గ్రామ ప్రముఖులు,ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు సహృదయంతో ఆటోను ఏర్పాటుచేశారు.విద్యార్థుల సౌకర్యార్థం ముందుకు వచ్చి వారి కష్టాన్ని తీర్చిన ప్రతి ఒక్కరికీ గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు అభినందించారు.అదే క్రమంలో గ్రామానికి చెందిన గుమ్మెళ్ళ రామచంద్ర రావు కుమారుడు గుమ్మెళ్ళ జగదీశ్,ఆటో కొనుగోలు చేసిన నాటి నుండి ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ ముండ్రు వెంకట రామకృష్ణ ఆటో డీజిల్ మెయింటెనెన్స్ చూస్తున్న విషయం తెలిసిన వెంటనే తాను సైతం అంటూ విద్యార్థుల కై దాతృత్వంతో ఆటో మెయింటెనెన్స్ కొరకు 20000 రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అప్క శంకర్ కు సర్పంచ్ చేతుల మీదుగా అందచేశారు.విద్యార్థుల అభ్యున్నతికి సహృదయంతో సహాయం చేసిన గుమ్మెళ్ళ జగదీష్ కు గ్రామస్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## ఐసిడిఎస్‌కు తక్కువ నిధులు విడుదల చేస్తున్న కేంద్రం

**దమ్మపేట, జూలై 30 (ప్రభాతవార్త):**
కేంద్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్ కు చాలా తక్కువ నిధులు కేటాయించడం వలన అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించబడటం లేదని సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. గురువారం అంగన్వాడి టీచర్స్ సమావేశాలు దురదపాడు, చలమప్ప గూడెం గ్రామాలలో జరిగాయి. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో



పేదలకు సరైన పోషకాహారం అందించడం మాత శిశు మరణాలు తగ్గించే లక్ష్యంతో ఐసిడిఎస్ ఏర్పాటు అయిందని కానీ పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా ఏర్పాటు చేసిన ఉద్దేశం నెరవేరటం లేదని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచడం గాని ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించడంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26,000 వేతనం ఇవ్వాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని, రైతులు వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారానికి ఆగస్టు 10న కిట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, సూరమ్మ, జ్యోతి, వెంకటేశ్వరమ్మ శ్రీదేవి, వజ్రమ్మ, వెంకటలక్ష్మి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దమ్మపేట, జూలై 30 (ప్రభాతవార్త):**
అల్ప పీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దమ్మపేట మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మద్దినేని మురళి సూచించారు. ఈసందర్భంగా గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ చెరువులు, వాగుల ప్రవహంఉన్న ప్రదేశాలకు అలాగే చేపల వేటకు వెళ్లకూడదన్నారు. గ్రామంలోకి ఎటువంటివరద నీరు వచ్చినా సమాచారం ఇవ్వాలన్నారు. పిడుగులు పడే అవకాశాలు ఉన్ననేపథ్యంలో పరిస్థితి సద్దుమనిగే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూజీసీ అటానమస్ హోదా

**లక్ష్మీదేవిపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భారత ఉన్నత విద్యా వ్యవస్థలో ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయ మంజూరి సంఘం (యూజీసీ) అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదాను మంజూరు చేసింది. ఈ హోదా 2026-27 విద్యా సంవత్సరం నుండి 2030-31 విద్యా సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల కాలానికి అమలులో ఉండేలా యూజీసీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. పద్మ హర్షం వ్యక్తం చేస్తూ, కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, సి పి డి సి సభ్యులు, తల్లిదండ్రులు, ఉన్నత విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన సహకార ఫలితంగానే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... అటానమస్ హోదా ద్వారా విద్యార్థులకు సమకాలీన అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళికలు, నైపుణ్యాధారిత కోర్సులు, వినూత్న బోధనా విధానాలు, పరిశోధన, ఉపాధి అవకాశాలకు అనుసంధానమైన విద్యను అందించే అవకాశం మరింత విస్తృతమవుతుందని తెలిపారు. కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ హోదా కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. అటానమస్ హోదా సాధించడం ద్వారా శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా రంగంలో మరో చారిత్రక విజయాన్ని తన ఖాతాలో నమోదు చేసుకుంది. భవిష్యత్తులో నాణ్యమైన ఉన్నత విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు కేంద్రంగా కళాశాలను తీర్చిదిద్దేందుకు యాజమాన్యం, అధ్యాపకులు సమిష్టిగా కృషి చేస్తామని కళాశాల యాజమాన్యం వెల్లడించింది.



## పేట ఉద్యాన పరిశోధనా స్థానాన్ని సందర్శించిన రైతులు

**అశ్వారావుపేట టౌన్/రూరల్ జూలై 30 (ప్రభాతవార్త):**
గుంటూరు జిల్లా మంగళగిరి, బాపట్ల జిల్లా కొల్లూరు ప్రాంతాలకు చెందిన 50మంది రైతులు గురువారం అశ్వారావుపేటలోని ఉద్యాన పరిశోధనా స్థానాన్ని సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో రైతులు కొత్తగా ఆయిల్‌పామ్ సాగును చేపడుతున్న నేపథ్యంలో, ఆయిల్‌పామ్ సాగు విధానాలు, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన పొందేందుకు ఈ క్షేత్ర సందర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త, డాక్టర్ మజ్జిగ శ్రీనివాస్ రైతులతో మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ తోటల ఏర్పాటు నుంచి దిగుబడి దశ వరకు పాటించాల్సిన శాస్త్రీయ సాగు పద్ధతులను వివరించారు. నాణ్యమైన మొక్కల ఎంపిక, సరైన దూరంలో నాటడం, నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం, తోటల



పరిశుభ్రత, మొక్కల పెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ పంటలో ఆశించే ప్రధాన చీడపీడల లక్షణాలు, వాటిని ప్రారంభ దశలో గుర్తించే విధానం, సమగ్ర నివారణ చర్యలు, పురుగుమందులను సురక్షితంగా వినియోగించాల్సిన పద్ధతులను వివరించారు. ఆయిల్‌పామ్ తోటల తొలి దశల్లో రైతులకు అదనపు ఆదాయం అందించేందుకు అనువైన అంతర పంటల సాగుపైనా సమగ్ర సమాచారం అందించారు. నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ సదుపాయాలు, ఆయిల్‌పామ్ మొక్కల వయస్సును పరిగణనలోకి తీసుకొని అనుకూల పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదలకు ఆటంకం కలిగించే లేదా నీరు, పోషకాల కోసం అధికంగా పోటీపడే పంటలను ఎంపిక చేయరాదని సూచించారు. అనంతరం రైతులు ఉద్యాన పరిశోధనా స్థానంలోని ఆయిల్‌పామ్ తోటలు, వివిధ అంతర పంటల నమూనాలు, పరిశోధన క్షేత్రాలను, ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ఉద్యాన అధికారిణి కె. దీపిక, కొల్లూరు ఉద్యాన అధికారి కళ్యాణ్ చక్రవర్తి, ఉద్యాన శాఖ సిబ్బంది, ఉద్యాన పరిశోధనా స్థానం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది రజాక్ మృతి పట్ల మాజీ ఎంపీ సంతాపం

**కొత్తగూడెం టౌన్, జూలై 30 (ప్రభాతవార్త):**
కొత్తగూడెం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది రజాక్ మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన రజాక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని



తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. న్యాయవాద వృత్తిలో రజాక్ అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మరణం న్యాయవాద లోకానికి తీరని లోటని వినోద్ కుమార్ అన్నారు. రజాక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం.ఏ. రజాక్‌కు ఘన నివాళి

**కొత్తగూడెం లీగల్, జూలై 30 (ప్రభాతవార్త):**
కొత్తగూడెం ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, ప్రముఖ అంబేద్కర్ వాది స్వర్గీయ ఎం.ఏ. రజాక్ అకాల మరణం పట్ల మాజీ న్యాయాధిపతి మెండు రాజమల్లు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రజాక్ న్యాయశాస్త్రంలో అపార పాండిత్యం కలిగిన వ్యక్తిగా, పేదలకు అండగా నిలిచిన న్యాయవాదిగా, సమ సమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేసిన అంబేద్కర్ వాదిగా చిరస్మరణీయులని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. మంచుపల్లి హౌసింగ్ బోర్డులోని రజాక్ నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. త్వరలో రజాక్ స్మారక సంతాప సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనపరెడ్డి గోపీకృష్ణ, కాసాని రమేష్, నయీమ్ ఖురేషి, సాయికృష్ణ, సబ్బారపు మధుసూదన్, గుండా రమేష్, పి. సురేందర్, సల్మాన్ ఖాన్, అల్లి శంకర్, తాండూర్ ధనరాజ్, అన్వర్ భాయ్, బిక్కులాల్, పాషా భాయ్, ఎర్ర శ్రీనివాస్, కారం రమేష్, రాజేశ్వరరావు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## దమ్మపేట సొసైటీలో అందుబాటులో 40 టన్నుల యూరియా

**దమ్మపేట, జూలై 30 (ప్రభాతవార్త):**



దమ్మపేట వ్యవసాయ సహకార సంఘంలో 40 టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంటుందని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రైతులు యూరియా యాప్ ద్వారా ముందుగా బుకింగ్ చేసుకుని, కేటాయించిన విధానంలో ఎరువును పొందాలని సూచించారు. అవసరమైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గోదావరి వరదలపై అన్ని శాఖలు పూర్తి అప్రమత్తంగా ఉండాలి

### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం: కలెక్టర్

**కొత్తగూడెం, జూలై 30 (ప్రభాతవార్త):**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో, శుక్రవారం ఉదయం నాటికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. గోదావరి వరద పరిస్థితులు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్ని శాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరిలో నీటి ప్రవాహం నిరంతరం పెరుగుతున్నందున పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని, గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, అవసరమైతే మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను గుర్తించి అవసరమైతే ముందుగానే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, మరుగుదొడ్లు, ఆహారం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి తదితర అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, దివ్యాంగులకు అవసరమైన ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మత్స్యశాఖ అధికారులు గజ ఈతగాళ్లు, బోట్లు, లైఫ్ జాకెట్లను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖ, పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, విద్యుత్ తదితర శాఖలు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. సాయంత్రం 6.00 గంటల నాటికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 28.40 అడుగులుగా నమోదైంది. ప్రస్తుతం నీటి ప్రవాహం 3,88,452 క్యూసెక్కులుగా ఉంది. మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43.00 అడుగులు కాగా, ఆ సమయంలో సుమారు 9,32,288 క్యూసెక్కుల ప్రవాహం నమోదయ్యే అవకాశం ఉంది. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.



## ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన లావుడియా తండ పాఠశాల

### పిల్లల సామర్థ్యం పెంపుకు విశేష కృషిచేతి వ్రాతపై ప్రత్యేక శ్రద్ధ

కారేపల్లి జూలై 30 ప్రభాతవార్త;;

నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక అంతంత మాత్రమే ఉన్న తరుణంలో తల్లిదండ్రులు కార్పొరేట్ పాఠశాలల వైపు ఆసక్తి కనపరుస్తున్న విషయం నేటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మనకు స్పష్టంగా కనబడుతుంది. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లోత్ రాములు తనపై భారం వేసుకొని ఇంటింటికి తిరిగి మీ పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ దాని కనుగుణంగా నేడు ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్న లావుడియా తండా పాఠశాల.






వివరాల్లోకెళ్తేసింగరేణి మండలం లావుడియా తండా గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల పరిసరాలు విద్యార్థులకు ఎంతో ఆహ్లాదకరంగా ఉంటాయి. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత పుస్తకాలు నోట్స్ లు సకాలంలో విద్యార్థులకు అందజేశారు. గత సంవత్సరం విద్యార్థులకు అందజేసినట్లుగానే ఉద్దీపకము ఇంగ్లీష్ మాథ్స్ ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు పంపిణీ చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. విద్యార్థులకు ప్రత్యేకంగా ఆటలు నిర్వహించడంతోపాటు మానసిక ఉల్లాసానికి మెడిటేషన్ నిర్వహిస్తున్నారు. తరగతుల వారిగా పిల్లల యొక్క సామర్థ్యాన్ని వారి ప్రగతిని పరిశీలిస్తే అర్థమవుతుంది పాఠ్య పుస్తకాలను ఉద్దీపకము. ఇంగ్లీష్,గణితము వివిధ సామర్థ్యములలో పిల్లల యొక్క ప్రగతి చదవటం రాయటంలో ముందున్నారు. విద్యార్థుల రైటింగ్ స్కిల్స్ వారి నోటి పుస్తకాలను చూస్తేనే అర్థమవుతుంది . ఐటీడీఏ పీవో రాహుల్ గిరిజన విద్యార్థుల పట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల నేడు ఎన్నో ప్రయోజనాలను అందుతున్నాయి. అన్ని సామర్థ్యాలను పరిశీలిస్తూ పాఠశాల పనితీరు చాలా బాగుందని ఇటీవల పాఠశాలను సందర్శించిన ఏ సి ఎం ఓ ఎల్ రాములు ఈ ఓ జయరాజ్ ప్రధానోపాధ్యాయులు కే లోతు రాములు ఉపాధ్యాయులను అభినందించారు. ఇలాగనే ముందు ముందు సాగాలని ఉపాధ్యాయులకు సూచనల ఇచ్చారు .జీరో ఉన్న పాఠశాలను 16మంది ఎన్రోల్మెంట్ చేసి ఇతరులకు మార్గదర్శకులయ్యారు అన్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

కారేపల్లి జూలై 30 ప్రభాతవార్త

బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అందజేశారు.సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తులిస్య తండాలో గుగులోత్ బుజ్జి అనారోగ్యంతో గురువారం మృతి చందగా అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్ మృతురాలి భౌతికకాయాన్ని సందర్శించి, పూలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ అందించారు. అదేవిధంగా వైరా ఎమ్మెల్యే అనుచరుడు ఎస్ ఎన్ నాయక్ మృతురాలి దశదినకర్మలకు 100 కేజీల బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు జర్పుల శాలి ,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు స్థానికులు పాల్గొని గుగులోత్ బుజ్జి కి ఘనంగా నివాళులర్పించారు.



## రెండు సంస్థలు చేసిన సేవలు అభినందనీయం

### సేవ మార్గాన్ని అలవర్చుకోవాలిబిషప్

కారేపల్లి జూలై 30 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ సేవా మార్గాన్ని అలవర్చుకోవాలని వీటికైస్పిరిట్ క్రైస్ట్ ఇంటర్నేషనల్, ఎస్ క్యూ ఐ పెంతుకోస్తు డయాసిస్ చేసిన సేవలు



అభినందనీయమని బిషప్ రమేష్ బాలన్ అన్నారు, కారేపల్లి బీసీ కాలనీ బేతెస్థ ప్రార్థన మందిరం లో ఎస్ విలియం కేరి, జాన్ ప్రకాష్ అధ్యక్షతన సేవకులకు మ్యారేజ్ లైసెన్స్ డిస్ట్రిబ్యూషన్ , ఆర్డినేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ రమేష్ బాలన్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో పరిచర్య చేస్తున్న సేవకులను ప్రోత్సహించడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమం లో బిషప్ డా రమేష్ బాలన్ , ఫైవ్ స్టేట్స్ బిషప్ ప్రకాశ్ తెలంగాణ స్టేట్ జోనల్ బిషప్ సతీష్ రెడ్డి , రేవ.ప్రభు కిరణ్ వై లలితా రెడ్డి పాల్గొన్నారు ,

## కెప్టెన్ బంజర గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా జర్పల లాలు ఏకగ్రీవంగా ఎన్నిక

### ఉపాధ్యక్షులుగా కుంజ పగడయ్య ప్రధాన కార్యదర్శిగా లకావత్ సక్రు ఎన్నిక

కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామ గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా జర్పల లాలు, ఉపాధ్యక్షులుగా కుంజ పగడయ్య, ప్రధాన కార్యద ర్శిగా లకావత్ సక్రు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.గురువారం కెప్టెన్ బంజర లో నిర్వహించిన సమావేశంలో సంఘం



నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.అదే విధంగా సొసైటీ డైరెక్టర్లుగా జర్పల మదారు, జర్పల సామ, మాలోత్ చిన్ని కృష్ణ, గుగులోత్ భాష, గుంపెనపల్లి అ నంతరాములు, ఆరేమ్ వెంకటేశ్వర్లు ఎన్నిక కావడం జరిగింది.కాగా సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని సంఘ నూతన అధ్యక్షులు జర్పల లాలు, ఉపాధ్యక్షులు కుంజ పగడయ్య, ప్రధాన కార్య దర్శి లకావత్ సక్రు ఈ సందర్భంగా పేర్కొన్నారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహ కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో ఇస్లావత్ బీమా తదితరులు పాల్గొన్నారు.




## వైరా రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు నీటి విడుదలకు షెడ్యూలు ప్రకటించాలి

వైరా టౌన్ జూలై 30 (ప్రభాతవార్త)

వైరా రిజర్వాయర్ ఐకట్టు రైతులు పంటలు వేసుకునుటకు సాగునీరు విడుదలకు సంబంధించి అధికారులు ఒక స్పష్టమైన షెడ్యూలు ప్రకటించాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ య ర్రబాబు డిమాండ్ చేస్తున్నారు. గురువారం వైరా మండల సమితి ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రం ఇచ్చినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైరా ఆయికట్టు పరిధిలో ఇప్పటికే రైతులు వరి నార్లు పోసుకొని అడపా దడప్ప వచ్చిన వర్షాలకు నార్లు పోసుకొని నాట్లు వేయుటకు సిద్ధమవుతున్నారని వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల వేలినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం అంతా బావుంటుందని అధికారులు మంత్రులు వివిధ రూపాల్లో ప్రకటనలు ద్వారా తెలియజేయడం జరిగింది. గోదావరి నీళ్లతో వైరా చెరువు నింపి పంటలకు పుష్కలంగా నీరు అందిస్తారని అనుకుంటే ఇప్పుడు అధికారుల తీరు చూస్తే మొత్తానికి పంటలు వేయలా వద్దనే అయోమయంలో ఉన్నారని. ఇప్పుడు వరి నారులు పోసిన తరువాత సాగునీరు రాకపోతే అంతలో ఎండిపోయి పెట్టుబడులు రాక నష్టపోయే ఆర్థికంగా మరింత దెబ్బతిని పోతామని అయోమయంలో ఉన్న రైతులు కు, అధికారులు స్పష్టమైన ప్రకటన విడుదల చేసి రైతు సంఘానికి అభయం ఇవ్వాలని ఒకవేళ ఆరుదల పంటలు అయితే ఏ పంటలు వేయాలి ఏ పంట వేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారు అని తెలియజేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, రైతు సంఘం మండల నాయకులు కొండా రామకృష్ణ, సిపిఐ నాయకులు గారపాటి అశోక్, తగరం గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## మానవ అక్రమ రవాణాపై అప్రమత్తతే రక్షణ

### విద్యార్థినులకు అవగాహన కల్పించిన ఐసిడిఎస్

### మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### అనుమానాస్పద ఘటనలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి

వైరా టౌన్ జూలై 30 (ప్రభాతవార్త)

ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వైరా గర్ల్స్ హైస్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు మానవ అక్రమ రవాణా బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈకార్యక్రమంలో మాట్లాడిన ఐసిడిఎస్ సూపర్వైజర్లు విద్యార్థినులకు మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి, ఎలాంటి పరిస్థితుల్లో మోసపోయే అవకాశాలు ఉంటాయి, అపరిచితుల మాటలను నమ్మడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు ఏమిటి అనే అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఉద్యోగాలు, చదువులు, మోడలింగ్, వివాహాల పేరుతో మోసగించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే సోషల్ మీడియా ద్వారా వచ్చే పరిచయాలను గుడ్డిగా నమ్మవద్దని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థినులకు సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటేనే మానవ అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీలక్షి ్ర, షేక్ బిజాన్బి, సరిత, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్లు నాగేంద్ర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



## ఎస్ఐఆర్‌లో జిల్లా లోనే సత్తుపల్లి రెండోవ స్థానం, వేంసూరు ప్రథమ స్థానంలో నిలిచింది...



**సత్తుపల్లి జూలై 30 ప్రభాతవా ర్త**

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, రెవెన్యూ అధికారులకు నిరంతరం మార్గనిర్దేశనం చేయడం, అవసరమైన సూచనలు అందించడం వల్ల ఖమ్మం జిల్లా లోనే సత్తుపల్లి నియోజకవర్గం రెండవ స్థానంలో, అలాగే నియోజక వర్గం స్థాయిలో వేంసూరు మండలం ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఈ కార్యక్రమం పట్ల విశేషంగా కృషి చేసిన అధికారులను సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఏం సూర్ సర్పంచ్ ఫక్రుద్దీన్ లు పలువురు అధికారులను అభినందించారు. మండల రెవెన్యూ అధికారి, పర్యవేక్షణలో రెవెన్యూ అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను చైతన్యపరిచారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా నమోదు కావాలనేలక్ష్యంతోఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారన్నారు. ఈ విజయానికి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల నాయకత్వం, అధికారుల కృషి, రెవెన్యూ అధికారుల సమర్థ నిర్వహణ, బీఎల్ఓలు , బీఎల్ఏల, అంకితభావం ప్రధాన కారణాలని పేర్కొన్నారు. అలాగే సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమా ఆనంద్ బాబు , వేంసూరు గ్రామ సర్పంచ్ ఎం.డి. ఫఖ్రుద్దీన్ అందించిన ప్రోత్సాహం, సహకారం కూడా కార్యక్రమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని పలువురు వారిని కొనియాడారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్నివిజయవంతం చేయడంలోభాగస్వాములైన ఎంఆర్ఓ కి, రెవెన్యూ అధికారులకు, బీఎల్ఓలు, బీఎల్ఏలకు,ప్రజాప్రతినిధులకు అవగాహనతో నమోదు ప్రక్రియలో పాల్గొన్న ప్రతి ఓటరికి వారు ప్రత్యేక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## కిష్టారం ఓసి కి ద్వితీయ బహుమతి ...



**.. సత్తుపల్లి జూలై 30 ప్రభాతవా ర్త**

సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన 56వ వార్షిక భద్రతా పక్షోత్సవం-2025 లో భాగంగా సత్తుపల్లి ఏరియా లోని కిష్టారం ఓసి ప్రాజెక్టు కి గ్రూప్ - III ఓసీ గనుల విభాగంలో ఓవరాల్ పర్ఫార్మన్స్ లో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ ఎల్ ఎస్ వి సునీల్ వర్మ ఆధ్వర్యంలో కిష్టారం ఓసి నందు అభినందనసభనిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ మైన్ మేనేజర్ ఉద్యోగులను ఉద్దేశించి ఈ విజయం సాధించడంలో కృషి చేసిన ప్రతిఉద్యోగినిఅభినందిస్తూ, భవిష్యత్తులో కూడా భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ సురక్షితమైన పని వాతావరణాన్నికొనసాగించాలని ప్రోత్సహించారు. అనంతరం, స్వీట్లను ఉద్యోగులకు పంచి ఈ విజయాన్ని సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఓ తోపాటు గని మేనేజర్ బుడగం రామకృష్ణ , అడిషనల్ మేనేజర్ వల్లమల్ల బాబు , సేఫ్టీ ఆఫీసర్ గోపి కిశోర్ , ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ కిశోర్ కుమార్ , ఐ ఎన్ టి యు సి పిట్ సెక్రెటరీ షణముక చారి , పలువురు అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు డి ఎల్ ఆర్ కార్మికులు పాల్గొనడం జరిగింది.

## కో ఆప్షన్ సభ్యులు నలుగురు ఏకగ్రీవ ఎన్నిక.



**.. సత్తుపల్లి జూలై 30 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీకి నలుగురు కో ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా అధ్యక్షతన గురువారం కౌన్సిల్ హాల్ లో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో పలు రకాల అంశాలపై చర్చించి ఆమోదించారు. అనంతరం వివిధ రంగాల్లో అనుభవం ఉన్న నలుగురు సభ్యులను కో ఆప్షన్ సభ్యుల గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన విభాగంలో కందిమల్ల కృష్ణారావు, వేములపల్లి పుష్పలతలను, అల్ప సంఖ్యాక వర్గం నుండి మహమ్మద్ ఫయాజ్ అలీ, బేతంపూడి దేవమణి లను ఏకగ్రీవంగా కౌన్సిలర్ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కోఆప్షన్ సభ్యులను మున్సిపల్ పాలకవర్గం, అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, కౌన్సిలర్స్ తోట సుజలా రాణి, ఇరువాడ అపర్ణ నాగభూషణం, మట్ట దేవజ్యోతి, గ్రాండ్ మోలాలి దూదిపాల రాంబాబు, జగన్నాథం శీను, బండారు శరత్ చంద్ర, తదితరులతోపాటు మేనేజర్ శ్రీనివాస్, ఏ ఈ సురేష్, టిపిఓ కే రాజు, టీ పిఎస్ భాస్కర్, కిరణ్, ఆర్ ఐ దిలీప్ కుమార్, సుజాత జరీనా మెప్మా ఆర్ ఐ ప్రసాదు కార్యాలయం సిబ్బంది తదితరులు హాజరైనవారిలో ఉన్నారు.




## మానవ అక్రమ రవాణా నియంత్రణ పై అవగాహ న



**పెనుబల్లి, జులై 30, ప్రభాతవా ర**

_పెనుబల్లి మండలం లంకపల్లి జెడ్పీఎస్ఎస్ స్కూల్ విద్యార్థులకు పెనుబల్లి మండల ఏసిడిపిఓ మెహరున్నీసా ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు మరియు మహిళలు పేదరికం నిరుద్యోగం వలన ప్రలోభాలకు లోనై ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి కొత్త వారి మోసాలకు దూర ప్రాంతాలకు తీసుకెళ్లి బాల కార్మికులు గాను మహిళలపై లైంగిక దోపిడీ చేపడుతున్నారని, ఎటువంటి కొత్త వ్యక్తులను నమ్మవద్దు అని, ఆడపిల్లలైనా, మగ పిల్లలైనా జాగ్రత్తగా ఉండాలని, అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రాజ్యలక్ష్మి, మల్లేశ్వరి, అనురాధ, స్కూలు ఇన్చార్జి హెచ్ఎం రాంబాబు, స్కూల్ టీచర్స్ సుబ్బలక్ష్మి, రత్నకుమారి, అంగన్వాడీ టీచర్స్ పుష్ప దేవిక రాణి పాల్గొన్నారు.

## రక్షణ పక్షోత్సవాలు లో జేవిఆర్ సిహెచ్ పి కి మొదటి బహుమతి.



**.. సత్తుపల్లి జూలై 30 ప్రభాతవా ర్త**

గత సంవత్సరంలో జరిగిన 56వ రక్షణ వార్షిక పక్షోత్సవాలను పోటీలను కంపెనీ వ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని సిహెచ్ పి విభాగంలో జేవిఆర్ సిహెచ్పీకి మొదటి బహుమతి కైవాసం చేసుకోవడం జరిగింది. గత సోమవారం రామగుండం। ఏరియాలో బహుమతి ప్రధానోత్సవం లో ట్రోఫీ, సర్టిఫికెట్స్బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేవిఆర్ సిహెచ్ వి లో గురువారం విజయోత్సవ సంబరాలనునిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా ఏరియా ఇంజనీర్ కె సోమశేఖర రావు , ఎస్ సి (ఈ ఎం) పి సాయినాథ్ , డివైస్ సి (ఈ ఎం )బి రాంబాబు , సేఫ్టీ ఆఫీసర్ ఎలక్ట్రికల్ విభాగం ఏ ప్రదీప్ కుమార్ , వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీనివాస్ , ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ డి ప్రసాద్ ,, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ ఇ నగేష్ , పలువురు అధికారులు కార్మికులు పాల్గొన్నారు.

## సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లకు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించండి...

**సత్తుపల్లి జులై 30 ప్రభాతవా ర్త**

సత్తుపల్లి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లకు ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం వెంటనే వెబ్కౌన్సిలింగ్నిర్వహించాలని ఐఎన్టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. జేవీఆర్ ఓసీ పిట్ సెక్రటరీ సీతారామరాజు, కిష్టారం ఓసీ పిట్ సెక్రటరీ షణ్ముఖ చారి, జేవీఆర్ సీహెచ్‌పీ పిట్సెక్రటరీ నగేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ, సత్తుపల్లి ఏరియాలో పనిచేస్తున్న అనేక మంది సర్ఫేస్ జనరల్అసిస్టెంట్లు గత ఐదునుంచి13 సంవత్సరాలుగా కొత్తగూడెం నుంచి సత్తుపల్లికి ప్రతిరోజూ అప్అండ్ డౌన్ చేస్తూ విధులు నిర్వహిస్తు న్నారని తెలిపారు. ఇటీవల యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం సీనియారిటీ ఆధారంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వ హిస్తే పలువురు కార్మికులు తమకు అనుకూలమైన ప్రాంతాల్లో విధులు నిర్వహించే అవకాశం లభించి ఎంతో ప్రయో జనం పొందుతారన్నారు. అందువల్ల వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే నిర్వహించాలని కోరారు. వినతిపై



జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు నజీర్, హమీద్, యశ్వంత్ రెడ్డి, యాకుబ్, రమేష్, రాజామొగిలి, శీను, గోపి, రాములు, రవి, సురేష్, అప్పారావు, కుమార్, మంగ్య, సత్య, రాఫీ,రవిచంద్ర అభిమానులు పాల్గొన్నారు.

## అభ్యున్నతికి గ్రామ సమాఖ్య భవనాలు వేదిక కావాలి

*నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*

గ్రామ సమాఖ్య భవనాలు మహిళల అభ్యున్నతికి వేదికలు కావాలని తిరుమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కమదన 7ప్రవీణ్ వెల్లడించారు. గురువారం తిరుమలాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ



సమాఖ్య భవనంకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కమదన ప్రవీణ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దల సహాకారంతో గ్రామ పంచాయతీలో దశల వారీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామంలో నిర్మించే గ్రామ సమాఖ్య భవనాలు వారి ఆర్థికాభివృద్ధి పెంచేందుకు దోహాద పడతాయని ఆయన చెప్పారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, తిరుమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆంటోని, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు విజయబాబు, రమాదేవి, కీర్తన, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల టీచర్ కు ఓయూ డాక్టరేట్..

*కూసుమంచి, జూలై 30 (ప్రభాతవార్త ) :*

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం మహాత్మా జ్యోతిబా పూలె బీసీ గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బాషిపంగు వెంకన్న ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పి హెచ్ డి పట్టా పొందారు. డాక్టర్ దాశరథుల



నర్స య్యా పర్యవేక్షణలో " తెలంగాణ కథా సాహిత్యం ప్రాదేశిక వ్యక్తీకరణ" అంశంపై యూనివర్సిటీ బాధ్యులు డాక్టరేట్ (పి.హెచ్.డి) ప్రధానం చేశారు. మరిపెడ గ్రామంలోని బాషిపంగు గుర్వయ్య సుగుణ దంపతుల తృతీయ సంతానమైన డా.వెంకన్న గురువారం మాట్లాడుతూ తన తల్లిదండ్రుల అవిరామ శ్రమ, గురువువైన ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశిం, కూసుమంచి పాఠశాల ప్రిన్సిపాల్ పి. మల్లయ్య కృషి మరువలేనిదని తెలిపారు. బాల్యం నుంచి కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదురీదుతూ, పట్టుదలతో కూడిన గమ్యపు ప్రయాణంలో డాక్టరేట్ ను శోధించి, సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు ప్రిన్సిపాల్ మల్లయ్య, యూ హెచ్ ఏటీపీ ప్రేమలత, ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది, ప్రియమైన పాఠశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది వెంకన్నను ఘనంగా సన్మానించారు.

## తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసికామేపల్లి, ఆర్కేపురం కాంగ్రెస్ నాయకులు

*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు



దయాకర్ రెడ్డి ని కామేపల్లి, రామకృష్ణాపురం గ్రామాల కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పలు స్థానిక ప్రజా సమస్యలు, గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వారు చర్చించారు. ప్రభుత్వ సం క్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే దిశగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్ నాయక్, భూక్య సుమన్ నాయక్, తంగెళ్ళపల్లి తిరుపతయ్య, ఆర్.కె పురం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సుదనపు కోటయ్య, అజ్మీర చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో నకిలీ బంగారం" మోసగాళ్లు?

*కారేపల్లి జూలై 30 ప్రభాతవార్త*

కొన్ని నెలలుగా నకలి బంగారాన్ని సృష్టించి వివిధ బ్యాంకుల్లో రుణాలు పొందడంతో పాటు వివిధ మోసాలకు పాల్పడుతున్న ముఠాపై గత కొన్ని రోజులుగా పోలీసులు విచారణ చేపట్టడం తో అనుమానితులుగా భావిస్తున్న




వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకెళ్తే మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తో పాటు పలువురు ఇతర ప్రాంతాల్లో తమ కార్యకలాపాలను కొనసాగిస్తూ వివిధ బ్యాంకుల్లో రుణాలు తీసుకొని మోసాలకు పాల్పడ్డారు. దీంతో లక్షలాది రూపాయలు లావాదేవీలు జరిగినట్లు భావిస్తున్నారు. దీనికి సంబంధించి ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలతోపాటు సంబంధిత వ్యక్తులపై పోలీసులు నిఘా ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. దీని కనుగుణంగా ఇరువురు వ్యక్తులను పోలీసుల అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పూర్తిస్థాయి విచారణ నిర్వహించిన అనంతరం ముఠా వివరాలు బయటపడనున్నాయి.

## మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

### విద్యార్థులతో కలిసి బోజనం చేసిన తహాశీల్దార్

*నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*

ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు అందించే బోజనం మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నేలకొండపల్లి మండల తహాశీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు. గురువారం రాత్రి నేలకొండపల్లి లోని ప్రభుత్వ హాస్టల్ ను ఆయన ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. వసతి గృహం పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులను కలిసి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టూడెంట్స్ ప్రగతి ని పరిశీలించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి బోజనం చేశారు. ఈ సందర్భంగా తహాశీ ల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ నాణ్యమైన భోజనం ను ఇవ్వాలని ఆదేశించారు. మెనూ విషయంలో రాజీ పడితే సహించేది లేదన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ప్రయోజకులు కావాలని సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విద్యార్థులు ఇంటి వద్ద ఉన్నమనే భావన కలిగేలా వాతావరణం కల్పించాలని సూచించారు. అలాగే, నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహం లో గురువారం విద్యార్థినులకు ప్లేట్స్, గ్లాస్, స్పూన్, దుప్పట్లు పంపిణీ చేశారు.






## కొత్త లింగాల లో పర్యటించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గురువారంకామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో పర్యటించారు. ఇటీవల మృతి చెందిన కొనకంచి బాబు దశదిన కార్య



క్రమంలో పాల్గొని వారి కుటుంబాన్ని పరామ ర్శించారు. బాబు చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ ఇట్ట శ్రీను, లింగాల మాజీ ఎంపీటీసీ ర్నారెడ్డి జగన్నాథరెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మ య్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్ తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

## పంద్రాగస్టుకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సమావేశం నిర్వహించిన అధికారులు

*కొత్తగూడెం, జూలై 30 ప్రభాతవార్త:*

సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వచ్చే నెల 15న నిర్వహించే 80 వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ పై కొత్తగూడెంలో వివిధ పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన పిఈటి లతో డిజిఎం(పర్స నల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, పర్స నల్ డిపార్ట్మెంట్ అధికారులు గురువారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలము సమీక్షి ంచారు. ఈ సంధర్భముగా వారు పాఠశాలల, కళాశాలల



నుండి వచ్చిన పిఈటిలతో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలలో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఎవరెవరు ఏమేమి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారో, ఎంత మంది విద్యార్థులు పాల్గొంటారో వివరముగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో బి.శివ కేశవ రావు, డివై.పిఎం కే.శివ కుమార్, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్, బిఎస్జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య, ఎం.కొమరయ్య, మెంగని అశోక్, కే.వి.ప్రసాద్, పాఠశాలల, కళాశాలల నుండి వచ్చిన పిఈటి లు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది ఎంఏ రజాక్ మృతి...

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర మైనారిటీ నాయకులు

*కొత్తగూడెం టౌన్, జూలై 30 ప్రభాతవార్త:*

కొత్తగూడెంలోని ప్రముఖ సీనియర్ న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ రజాక్ గురువారం తన స్వగృహంలో తీవ్ర అస్వస్థకు గురై మృతి చెందిన వార్త తెలిసి నయీమ్ ఖురేషి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. తనకు అత్యంత ప్రాణ స్నేహితుడని పెద్దన్నలాంటి వాడని గత ఇరవై ఏళ్లుగా మంచి అనుబంధం ఉందని స్నేహభావంతో కలిసి మెలిసి ఉండే వాళ్లమని ఒక మంచి వ్యక్తిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. వారి స్వగృహం చేరుకొని రజాక్ గారి భౌతికయానికి సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మద్దెల శివకుమార్, ఆబిద్ హుస్సేన్, మస్తాన్ గారు, అంజమాన్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఎండి అమీర్ ఖాద్రి, ఉర్దూ ఘర్ కార్యదర్శి ఎండీ షరీఫ్, బాబు జాని ఖాన్, ఎండి జమాల్, నివాళులు తదితరులు అర్పించారు.

# ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ ఫలాలు



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## చంద్రుగొండ మండలంలో రూ.1.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చంద్రుగొండ, ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో గురువారం మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి మరియు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విస్తృతంగా పర్యటించి 1.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మంత్రి ముందుగా మంగయ్య బంజార గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో మంగయ్య బంజారు-గానుగపాడు రహదారిపై గ్రావెల్ రోడ్డు, కల్వర్టు నిర్మాణం, ఇల్లంగి బాబు ఇంటి నుండి కాజ్‌వే వరకు సీసీ రోడ్డు, కాజ్‌వే నుండి గానుగపాడు రహదారి వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి 24 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసినట్లు ప్రకటించారు. అనంతరం పోకలగూడెం గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో నాలుగు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. యాసం లక్ష్మి ఇంటి నుండి మలిశెట్టి జానకమ్మ, కందికొండ కుమారి ఇంటి వరకు, బానోతు నరసింహా ఇంటి నుండి ఇస్లావత్ రాందాస్, గుగులోతు మంగిత్య ఇంటి వరకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెందయ్య ఇంటి మీదుగా పద్దం రాముడు ఇంటి వరకు, గోపు చంద్రయ్య ఇంటి నుండి వాటర్ ట్యాంక్ వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. గ్రామానికి ఇప్పటికే 77 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గ్రామంలో మిగిలిన అంతర్గత రహదారుల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తదుపరి రావికంపాడు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో రాచర్ల వెంకటేశ్వర్లు ఇంటి నుండి యూపీ పాఠశాల వరకు, అనుముల ముత్తయ్య ఇంటి నుండి శ్రీరాములు రామారావు ఇంటి వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, గ్రామీణా భివృద్ధి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.8.21 లక్షల కోట్ల అప్పులతో వదిలి వెళ్లినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి, ఇటీవల మరో 16 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ స్వయం సహాయక సంఘాలకు రూ.70 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మంజూరు చేశామని, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం "ఫ్రైడే-డ్రై డే" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం, దోమల నివారణ, తాగునీటి పరిశుభ్రత, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కల్పనకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, చంద్రుగొండ తాసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, పంచాయతీ అధికారి అనూష, గృహ నిర్మాణ శాఖ పిడి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జా నాయక్ మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి సారేపల్లి శేఖర్ చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్ అంతటి రామకృష్ణ ఉపతల ఏడుకొండలు భోగిన బోయిన కోటేశ్వరరావు. మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పర్ణశాల దుమ్ముగూడెం వద్ద పెరుగుతున్న గోదావరి నీటిమట్టం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త

గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పర్ణశాల దుమ్ముగూడెం వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది అలాగే చర్ల మండలంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో ప్రాజెక్టు గేట్లు తెరిచి నీటిని దిగువకు వదులుతున్నారు అట్టి వరద నీరు కూడా గోదావరిలోకి రావడంతో గోదావరి నీటిమట్టం పెరుగుతుంది గురువారం సాయంత్రం దుమ్ముగూడెం హెడ్ లాక్స్ వద్ద గోదావరి నీటిమట్టం 13 అడుగులకు చేరుకుంది ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సీతమ్మ నారచీరల ప్రదేశం వద్ద సీత వాగు నీటిమట్టం పెరిగింది సీతవాగు లో వరద నీరు చేరడంతో నార చీరల ప్రదేశం వద్ద శ్రీరాముని రాతి సింహాసనం కింద ఉన్న శ్రీరాముని రాతి పాదాలు నీటలో మునిగాయి అలాగే మండలంలోని పలు చెరువుల్లో వరద నీరు చేరింది ఇదిలా ఉండగా గోదావరి నీటిమట్టం శుక్రవారం మరింత పెరుగుతుందని సమాచారం.

## కొత్తగూడెం ఏరియాలో జీవీటీసీ శిక్షణా కేంద్రం ప్రారంభం

### అప్రెంటిస్ అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసిన డైరెక్టర్ (పీఅండ్‌పీ) కె. వెంకటేశ్వర్లు

రుద్రంపూర్, జూలై 30 ప్రభాతవార్త





సింగరేణి సంస్థలో ఉద్యోగుల నైపుణ్యా భివృద్ధికి మరో అడుగు పడింది. కొత్తగూడెం ఏరియాలోని 3 ఇన్‌క్లైన్‌లో ఏర్పాటు చేసిన జీవీటీసీ శిక్షణా కేంద్రాన్ని సింగరేణి డైరెక్టర్ (పీ అండ్ పీ) కె. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం అప్రెంటిస్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసి వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... సింగరేణి నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ యువతలో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ఉపాధి అవకాశాలకు బలమైన పునాదిగా నిలుస్తోందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు మాట్లాడుతూ... 2025లో వృత్తి శిక్షణా కేంద్రంలో 2,084 మంది సింగరేణి ఉద్యోగులు, 4,952 మంది కాంట్రాక్ట్ కార్మికులు కలిపి మొత్తం 7,036 మందికి శిక్షణ అందించినట్లు తెలిపారు. అలాగే 2025-26లో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా పలువురు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. అనంతరం డైరెక్టర్ జీవీటీసీ కేంద్రంలోని తరగతి గదులు, ఆధునిక శిక్షణా పరికరాలు, భద్రతా సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డీ జీఎం ఆర్. విజయప్రసాద్, వికేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహారావు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఏరియా అధికారులు, అప్రెంటిస్ అభ్యర్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

### ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ నాణ్యమైన బోధన అందించాలి

### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం జూన్ 30 ప్రభాతవార్త

విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం ఖమ్మం కార్పోరేషన్ పరిధి 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ.. పాఠశాల వయస్సు గల ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కలెక్టర్ ప్రోత్సహించారు. విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల శ్రేయస్సు, పరి శుభ్రమైన పాఠశాల వాతా వరణం కల్పించడంలో ఉపాధ్యా యులు, అధికారులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనం అన్నం, ఆకుకూరల పప్పు, సాంబారు, రాగిజావ ను పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.